



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 24, ఫిబ్రవరి 2026


## కొత్తగూడెంలో..

# కొలువుదీరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

ప్రమాణ స్వీకారం చేయించిన మున్సిపల్ కమిషనర్ సుజాత




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారిల సమక్షంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 8 మంది కార్పొరేటర్లు వేల్పుల వీరమ్మ, మల్హోత్రా సాగర్, భీమా శ్రీవల్లి, గుగులోత్ రాంబాబు, మల్లెల స్వప్న, సింధు తపస్వి, బత్తుల మధుచంద్, గుణ చరిత్ చేతమున్సిపల్ కమిషనర్ కె. సుజాత ప్రమాణ స్వీకారం చేయించారు.

## పాలన అంశాల పట్ల అధికారులు

# దృష్టి పెట్టాలి

- ఫిబ్రవరి 27న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి హాజరు కావాలి
- పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

2 లో..



ఖమ్మం, సూర్య బ్యూరో : పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లిలో అటవీ వస్తువులు విక్రయం కోసం ప్రత్యేకంగా మార్ట్ నిర్మాణానికి గ్రామీణ అభివృద్ధి శాఖ తరపున 10 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. నేలకొండపల్లి, ధంసలాపురం, వెంకటగిరి వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్న్యూస్) -మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.

# చెత్త నిర్వాహణలో ఆపసోపాలు



సూర్య ప్రతినిధి ఖమ్మం

చెత్త పారవేసేందుకు ఖమ్మం నగర పాలకం ఆపసోపాలు పడుతుంది. గుట్టలు గుట్టలుగా వ్యర్థాలు పోగు పడటంతో వాహనాల రాకపోకలకు మార్గం సరిగా ఉండటం లేదని నెలకొసారి డ్రైవర్లు ఆందోళనలు చేస్తుండటంతో వాహనాలు నిలిచిపోతున్నాయి. ఆందోళనకు దిగిన డ్రైవర్లకు అధికారుల ఆపదమొక్కుల తాత్కాలిక హామీతో తిరిగి విధులకు చేరటం పరిపాటిగా మారింది. నగర పాలకంలో ప్రతీ సమస్యకు పరిష్కారం చూపుతున్న అధికారులు డంపింగ్‌యార్డు సమస్యకు మాత్రం పరిష్కారం చూపలేకపోతున్నారు. చెత్తతరలింపు వాహనాల సమయపాలన,డీజిల్ వినియోగం,ట్రిప్పుల నిర్వహణపై తరచుగా వివాదాలు చెలరేగుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుంది.ఇటీవల మున్సిపల్ పార్కింగ్ యార్డులో పట్టపగలు డీజిల్ దొంగతనం జరగటం దీనికి పరాకాష్ట.

2 లో..

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సి-సెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు. కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు.విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలి



ంవెన్యూ సదస్సులో వచ్చిన భూ భారతి, సాదా బైనామ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై రెగ్యులర్ రిపోర్ట్ అందించాలని, ప్రతి పి.ఓ.బి. దరఖాస్తు ఎవరి దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉంటుందో మానిటర్ చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ కోర్టు కేసులకు సకాలంలో కౌంటర్ ఫైల్ చేయాలని అన్నారు. వైరా, ఏదులాపురం మున్సిపాలిటీ లలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థలం ఫైనల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూఎల్బీ పరిధిలో పెండింగ్ పనులపై రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించిన పనుల బిల్లులు త్వరగా తయారు చేసి క్లెయిమ్ చేయాలని అన్నారు.ఫిబ్రవరి 27 న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి సమాచారంతో అందుబాటులో ఉండాలని, స్త్రీ నిధి రుణాల రికవరీపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తోడేటి రాజు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరోవ రోజున మొదుగుల గూడెం గ్రామంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలోయన్ యస్ యస్ ప్రోగ్రామ్‌ను సందర్శించి అక్కడ వాలంటీర్లు అగ్ని ప్రమాదాలు జరిగే క్రమము వాటిని నియంత్రించేటటువంటి విధానంలో విద్యార్థులకు వివిధ విషయాలపై ప్రత్యక్ష పద్ధతిలో ఫైర్ అధికారులు అవగాహన కల్పించారు. ప్రతినిత్యం మన జీవితంలో ఉపయోగించే గ్యాస్ సిలిండర్ అనుకోని పరిస్థితుల్లో గ్యాస్ లీక్ అయినప్పుడు తీసుకునే జాగ్రత్తలు ఆ సమయంలో వ్యక్తులుగా ఉండాలని ఫైర్ ఆఫీసర్స్ తెలియజేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ నిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇల్లందు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు సైబర్ సెక్యూరిటీ పై విస్తృతంగా అవగాహన కల్పించారు.సైబర్ సెక్యూరిటీ అనగా మొబైల్ ఫోన్లు,కంప్యూటర్లు, ఆన్‌లైన్ ఖాతాలు మరియు డిజిటల్ డేటాను హ్యాకింగ్, మోసాలు,వైరస్ దాడుల నుండి రక్షించుకోవడం,ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు ఫోన్ కాల్ మోసాలు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు,నకిలీ వెబ్‌సైట్లు ఒ షాపింగ్ స్కామ్‌లుఫిషింగ్ మెసేజ్‌లు, లింకులు ఓటిపి, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోకూడదనీ, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని,సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పరిమితంగా ఉంచాలని ,అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్లు మాత్రమే ఉపయోగించాలని సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాత్ర గ్రామాలలో మరియు కాలనీలలో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వృద్ధులకు, విద్యార్థులకు డిజిటల్ భద్రతపై మార్గనిర్దేశనం సోషల్ మీడియా ద్వారా సరైన సమాచారంసైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. డిజిటల్ యుగంలో అప్రమత్తతతో ఉంటేనే మోసాలకు గురి కాకుండా సురక్షితంగా ఉండగలమని వాలంటీర్స్‌కు సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మూడ నమ్మకాలు వల్ల కలిగే అనర్థాలు,జంతుబలులు వంటి కేవలం మన మూఢ నమ్మకాలు మాత్రమే అని వివిధ అంశాలను ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమంలో అనేక ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితురాలు కస్తూరి, జన విజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యకులు యస్ సాయిబాబా, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి ఎమ్ మోహన్, జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్, పి మంగపతి రావు,వెంకటేశ్వర్లు,కలశాల అధ్యాపకులు డాక్టర్ జి శేఖర్, బి సరిత, యస్ ఈశ్వర్, బి కరుణాకర్, డాక్టర్ జి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నిర్వాహణలో ఆపసోపాలు

గత కొన్ని నెలలుగా యార్డులో చెత్త డంప్ చేసేందుకు దారి లేదంటూ కార్మికులు మాటిమాటికి ఆందోళనలు చేస్తున్నారు. అయినా సమస్యకు పరిష్కారం లభించడం లేదు చెత్త రీసైకిల్ లో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో రోజు వారీగా సేకరిస్తున్న వ్యర్థాలు 300 మెట్రిక్ టన్నులకు పైగా పేరుకుపోయాయి. యార్డులోపలికి వాహనాలు వెళ్లే దారిలో పోస్తున్న చెత్తను తొలగించకపోవడం తో సమస్య మరింత జఠిలమవుతోంది. దీంతో డంపింగ్‌యార్డు,డీజిల్ సమస్యలను పరిష్కరించే వరకూ చెత్త సేకరణకు వెళ్లమంటూ తరచుగా వాహనాల డ్రైవర్లు ఆందోళన చేయటం సర్వసాధారణంగా మారింది. “తగ్గిపోతున్న ఖాళీ స్థలం“ నగరంలో సేకరిస్తున్న చెత్తకు అనుగుణంగా స్థలం లేకపోవడంతో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించకపోవడంతో డంపింగ్‌యార్డులో స్థలాభావం ఏర్పడుతోంది. రోజువారీగా వస్తున్న వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే వేగం కంటే, డంపింగ్ చేసే వేగమే ఎక్కువగా ఉండడంతో యార్డులో వ్యర్థాలకుప్పలు పేరుకుపోతున్నాయి.ఈ పరిస్థితి వల్ల కొత్తగా చెత్తను డంప్ చేయడానికి వీలులేకపోతుంది. అంతేకాక డివిజన్లలో చెత్త సేకరించిన తర్వాత డంపింగ్ యార్డుకు వెళ్లిన వాహనాలు చెత్తను అన్‌లోడ్ చేసేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది వ్యర్థాలను ఎప్పటికప్పుడు అడ్డు తొలగించేందుకు పోక్లేన్ల వంటి భారీ మిషన్లను వాడకుండా కార్పొరేషన్ అధికారులు జెసిబి లతో పని చేస్తుండడంతో అది నామమాత్రంగానే ఉంటుందని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వేరే దారిలేక.. కొన్ని రోజులుగా డంపింగ్‌యార్డులోకి చెత్త వాహనాలను తీసుకెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనాల డ్రైవర్లు డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరించడంతో పాటు డీజిల్ సమస్యను పరిష్కరించాలని ఇటీవల కొద్ది రోజుల క్రితం తెల్లవారుజామున కొత్త బస్టాండ్ వద్ద గల వాహనాల పార్కింగ్ పాయింట్ వద్ద నిరసనకు దిగారు. అధికారులు ఆరు ట్రిప్పులకు డీజిల్ ఇచ్చి తొమ్మిది ట్రిప్పులు వేయాలని ఒత్తిడి చేస్తున్నారని, వాహనాలకు మరమ్మతులు చేయించడం లేదని, టైర్లు పంక్చర్ లు అయితే డ్రైవర్లే సొంత ఖర్చులతో వేయించుకోవాలని చెబుతున్నారటూ ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి సిఐటియు, ఐఎన్‌టీయూసీ, బిఆర్ఎస్ కేవి,ఏఐటీ యూసీ తదితర కార్మిక సంఘాల నాయకులు మద్దతు పలికారు. అధికారులు పాతపాటే పాడుతూ డంపింగ్‌యార్డులో వ్యర్థాలను తొలగించేందుకు జెసిబి లతోపని చేస్తున్నామని, వాహనాల మరమ్మతులను వెంటనే చేస్తామని డిప్యూటీ, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, పర్యావరణ ఇంజనీర్, ఇతర ఉన్నతాధికారులు, డ్రైవర్లకు హామీ ఇచ్చారు. వారు వినకపోవడంతో, కార్మిక సంఘాలు కూడా పట్టు వీడకపోవటంతో అధికారులు సమస్యను ఉన్నతాధికారులు,మంత్రి క్యాంపు కార్యాలయం దృష్టికి తీసుకెళ్లగా.. అక్కడ నుంచి పిలుపు రావడంతో వారంతా అక్కడకు వెళ్లారు. సమస్యను అధికారులు పరిష్కరిస్తారని క్యాంపు కార్యాలయ వర్గాల నుంచి హామీ ఇవ్వడంతో చెత్త సేకరణ ట్రాక్టర్లు, ఆటోలు స్వచ్ఛభారత్ ఆటోలు తదితర వాహనాలు డివిజన్లకు తరిలాయి.

# కొత్తగూడెంలో కొలువుదీరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**-ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో కార్పోరేటర్లకు సన్మానం**



ప్రమాణస్వీకార అనంతరం బిఆర్ఎస్ కార్పొరేటర్లను ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో.. ఆయన సూచన మేరకు స్థానిక బిఆర్ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. 8 మంది కార్పొరేటర్లకు శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్ లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, సయ్యద్ ఇస్మాయిల్, బీమా శ్రీధర్, మల్లెల రవిచంద్ర, కాంపెల్లి కనకేష్, కొట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, రాజేష్ (కన్ని), సంకు బాపన అనుదీప్, ముత్యాల రాజేష్, కరాటే శ్రీనివాస్ యాదవ్, బట్టు మంజుల, వీరన్న, దాబా శంకర్, దుర్గాప్రసాద్, వాసుమల్ల గౌతం, మరియు కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం





**– 16వ వార్డు కౌన్సిలర్ దండాలబత్తుల ఆదిలక్ష్మి**
**–ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యల సేకరణ**

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిలర్ దండాలబత్తుల ఆదిలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆమె పర్యటించి, స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పెన్షన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను ఆమె స్వయంగా స్వీకరించారు. వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు.వార్డులోని డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై స్థానికులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తున్న కౌన్సిలర్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్ ఫేజ్-2' అవేర్‌నెస్ ప్రోగ్రామ్



అశ్వరావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్ ఫేజ్–2' అవేర్‌నెస్ ప్రోగ్రామ్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించి హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పోలీసులు, రైడర్‌తో పాటు 4 సంవత్సరాలు పైబడిన పిల్లయన్ రైడర్‌లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాల పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై అఖిల మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానికులు ఈ అవేర్‌నెస్‌కు స్పందించారు.

## ఆదివాసీలకు అండగా పోలీసులు

**–టేకులగూడెం గ్రామస్తులకు సోలార్ ప్లేట్లు, లైట్లు పంపిణీ**

మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్వ న్యూస్)–వలస ఆదివాసీల కుటుంబాలకు ఏడూళ్ల బయ్యారం పోలీసులు అండగా నిలిచారు.సోమవారం బయ్యారం పోలీస్ స్టేషన్లో టేకులగూడెం గొత్తికోయ గ్రామంలోని కుటుంబాలకు ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ నేతృత్వంలో సోలార్ ప్లేట్లు, సోలార్ లైట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఇళ్లలో విద్యుత్ సౌకర్యం పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో ఈ సోలార్ పరికరాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రాత్రివేళల్లో వెలుతురు కల్పించడం ద్వారా విద్యార్థుల చదువుకు, కుటుంబాల భద్రతకు తోడ్పడనుందన్నారు.ఈ సందర్భంగా గొత్తికోయ ప్రజలు తమ అవసరాలను గుర్తించి సహాయం అందించిన తెలంగాణ పోలీసు శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ తమకు అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న పోలీసు సిబ్బందిని వారు అభినందించారు.



## మిత్రుని కుటుంబానికి అండగా స్నేహితులు



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– తమతో పాటు చదువుకుని ఉన్నతమైన న్యాయవాది స్థానంలో ఉండి.. అకస్మాత్తుగా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన యువ న్యాయవాది పగిడిపల్లి సూర్యం కుటుంబానికి తోటి క్లాస్ మేట్స్ అండగా నిలిచారు. మణుగూరు పట్టణంలో అందరికీ సూపరిచితులు..మిత్రుని మరణం తీరని లోటని స్నేహితులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మిత్రులు పులిపాటి పాపారావు, కంద్రపు వెంకటరెడ్డి, భూక్యా హథీరామ్, తలారి శ్రీబాబు, రాము పుట్ట, పిట్టల రవి, గంగపురి రామారావు, షేక్ అహ్మద్, నర్రా రంజిత్ కుమార్, వంచర్ల రాఘవేంద్ర, నక్కా రామచందర్, జర్పుల భాస్కర్, చాపల శ్రీను, తోడేటి వీరభద్రం, రాయల శ్రీను, మోడేపల్లి శివకృష్ణ, పాషా, ప్రకాష్, మందడి నాగరాజు దశదినకర్మ రోజున నిర్వహించిన కార్యక్రమంలో స్నేహితులు సూర్యం జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో 'హ్యాపీ క్లబ్' వేడుకలు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 'హ్యాపీ క్లబ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు తమ ఆటపాటలు, నృత్యాలు మరియు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన'ర్యాంప్ వాక్ తో అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని మరియు చదువుపై ఏకాగ్రత కలుగుతుందని తెలిపారు. ఏ.జీ.ఎం శ్రీ జయప్రకాష్, జోనల్ మాధవి మాట్లాడుతూ, పిల్లలు సంతోషంగా ఉన్నప్పుడే మెరుగైన ప్రతిభను కనబరుస్తారని, వారిలోని భయాన్ని పోగొట్టేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం, పి.పి.టి ఇన్‌ఛార్జ్ బండారు శిరీష,ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.



## రజక బాలిక మృతికి కారణమైన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

**–కాంపాటి నరేష్ డిమాండ్**



ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)– నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన బాలికను అతి క్రూరంగా చంపిన రెడ్డి కులస్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని బహుజన సమాజ్ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి కాంపాటి నరేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామంలోని ఆలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లగా అక్కడున్న కొంతమంది అగ్రకులస్థులు రజకులను అడ్డుకొని, ఇష్టం ఉన్నట్లు కులం పేరుతో తిడుతూ మీరు తక్కువ కులం వారు మా ఆలయంలోకి ఎందుకు వచ్చారనీ దూషిస్తూ రెండేళ్ల పసిపాపని అతి క్రూరంగా చంపిన రెడ్డి కులస్థులపై ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలన్నారు. అదేవిధంగా దాడికి గురైన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, రక్షణ కల్పించాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆసరాగా ఉండాలని కోరారు. ఇటువంటి దాడులు బహుజనులపై జరుగకుండా ఉండాలంటే, ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీ వర్గాల హక్కుల, రక్షణ కోసం, రాజ్యాధికారం కోసం పోరాడుతున్న బహుజన్ కూడా సమాజ్ పార్టీ ని గెలిపించుకోవాలని నరేష్ కోరారు.కూడా స మాజ్ పార్టీ ని గెలిపించుకోవాలని నరేష్ కోరారు.

## మొదలైన 15వ వార్డు అభివృద్ధి

**–మోర్ల వెంకన్న ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**





అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ మోర్ల రాజేశ్వరి బాధ్యతలు చెప్పట్టిన నాటి నుండి ఆమె భర్త అలుపెరగకుండా శ్రమిస్తున్నారు.రోజుకో వీధికి సమయాన్ని కేటాయించి అభివృద్ధి పనులు పరుగులుపెట్టిస్తున్నారు.ఇటీవలే దగ్గరుండి మోర్ల వెంకన్న డ్రైన్లు శుభ్రం చేపించి చెత్త ఎత్తించడమే కాకుండా వీధుల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తీపించారు. ఈరోజు గౌడ బజార్లో ఎంతో కాలం నుండి వెలగకుండా ఉన్న వీధిలైట్లను తీయించి వాటి స్థానంలో ఎల్‌ఈడి బల్బులను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు చెప్పిన గంటల్లోనే మొర్ల వెంకన్న తమ వీధి అవసరాలు తీరుస్తున్నారని బహిరంగంగానే చెప్తున్నారు.ఈ సందర్భంగా మోర్ల వెంకన్న మాట్లాడుతూ తాము నామినేషన్ వేసిన నాటినుండే ప్రజలు తమ వెంట ఉన్నారని తమ గెలుపులో సహకరించి తనను ముందుకు ప్రోత్సహించిన వారికి సేవ చేసే అదృష్టం దక్కినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని, అత్యంత విలువైన ప్రజల ఓటును మొర్ల రాజేశ్వరికి వేసి ప్రజలు గెలిపించారని వారికి సేవ చేయాల్సిన బాధ్యత తమ వార్డును అభివృద్ధి చేయాల్సిన అవసరం తనకు ఎంతో ఉందని ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తానని తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణం లో ఇంటర్ పరీక్షలు.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రమైన టేకులపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంత వాతావరణంలో ఈనెల 25వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కొండబోయిన. బసవమ్మ సోమవారం తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 168 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 108 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ మందులతో పాటు అన్ని మౌలిక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని





**– పునఃప్రతిష్టకు పూనుకోవడం అభినందనీయం**
**– రహదారి సౌకర్యానికి హామీ**

పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)–పట్టణపరిధిలోని గుడిపాడు వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తులు, ప్రజల సౌకర్యార్థం రహదారి సౌకర్యాన్ని కల్పించనున్నట్లు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. సోమవారం ఆ ఆలయాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, నిర్మాణ దాత నల్ల సురేష్ రెడ్డి తో కలిసి సందర్శించిన ఆయన పరిసరాలను పరిశీలించారు. కాకతీయుల కాలం నాటి ఈ దేవాలయానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ఎన్ సురేష్రెడ్డి ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో జరిగిన ఆలయ పునఃప్రతిష్ట పనులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీ.శ 1219–1313 మధ్య కాలంలో కాకతీయరాజు ప్రతీతరుద్రినిచే ఈ ఆలయం నిర్మించబటినట్లు చరిత్ర చెబుతోందని, ఎంతో వైభగంగా కొంతకాలం శోభిల్లిందని, తర్వాత కాలంలో శిథిలావస్తకు చేరిందన్నారు.2011 సం.లో పాల్వంచలో తహశిల్దార్ విధులు నిర్వహించిన మస్తాన్రావు శిథిలమైన ఆలయాన్ని చూసిన ఆ పరిసరాలను వెంటనే శుభ్రం చేయించారని, అప్పటి నుండి గ్రామ ప్రజలు, అర్చకులు తోలేటే నగేష్ శర్మ చే దూపదీప నైవేద్యాలు ఆలయంలో నిత్యం జరుగుతున్నాయని చెప్పారు.అతి పురాతనమైన కాకతీయ కాలంలో నిర్మించినవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శ్యామల గోపాలం ఎడ్యుకేషనల్ ఫౌండేషనల్ చైర్మన్ ఎన్ సురేష్ రెడ్డి దేవాలయ పునఃనిర్మాణానికి ముందుకొచ్చినట్లు చెప్పారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో రూ.2 కోట్ల నిధులతో దేవాలయం పునః ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా ఈనెల 21 నుండి 26 వరకు విగ్రహా పునఃప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతో చారిత్రాత్మక విశిష్టత కలిగిన ఈ ఆలయం తెలంగాణలోనే శోభిల్లే అవకాశం ఉందని ఆయన చెప్పారు. దీనిని మరింత వైభవంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, ఇక్కడి వచ్చే భక్తులు,ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా రోడ్డు నిర్మాణంతో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు.ముందుగా కూనం నేని, సాబీర్ పాష తదితరులకు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికిన అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు అడుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లుతో పాటు ఈఓ ఎన్ రజనీ కుమారి నాయకులు గౌతమి కృష్ణ, వాడే లక్ష్మీ, శనగారపు శ్రీనివాస్, వల్లపు యాకయ్య, ఆరెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అటవీ అధికారుల భరతం పడతాం

–ఇసుక ర్యాంపుల కోసం
దొంగ పత్రాల సృష్టి
–పేదవాళ్ళకేనా రూల్స్..బడా బాబులకు
వర్తించవా.?
–ఆదివాసీ సంఘాలతో ఎఫ్డిఓ
కార్యాలయాన్ని ముట్టడిస్తాం
–అటవీ అధికారుల అక్రమాలను సి ఎం
దృష్టికి తీసుకెళ్తాం
–జిల్లా కాంగ్రెస్
నాయకులు గురిజాల గోపి







మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– అడవిని దోచుకుని తింటూ..అక్రమాలకు పాల్పడుతున్న అటవీశాఖ అధికారుల భరతం పడతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అడవిలో ఎన్నో గిరిజన గ్రామాలకు సరైన రహదారులు, విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తే...రూల్స్ గుర్తుకు వచ్చే అటవీ అధికారులకు గుట్ట మల్లారం వద్ద ఇసుక ర్యాంపుల కోసం పచ్చని వృక్షాలు,చెట్లను నాశనం చేసి మూడు లారీలు పట్టే రోడ్డు వేసినప్పుడు రూల్స్ ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. అమాయక గిరిజనులు ఎవరైనా అడవి నుండి ఒక కర్రను తెచ్చుకుంటే మీకు అటవీ నిబంధనలు మాత్రం గుర్తుకు వస్తాయి. మరి అడవిలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా భారీ రోడ్డను ఎలా నిర్మించారో చెప్పాలన్నారు. గతంలో ఈ ప్రాంత అడవిలో రోడ్డు ఉందని దొంగ పత్రాలు సృష్టించి...బడా బాబులతో చేతులు కలిపి భారీ యంత్రాలతో అక్రమంగా రోడ్డు నిర్మించిన అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.గతంలో ఇక్కడ రోడ్డు ఉన్నదని చెప్పే అటవీశాఖ అధికారులు బహిరంగంగా విలేకరుల ముందు ధ్రువ పత్రాలు చూపించాలన్నారు. ఇసుక ర్యాంపుల కోసం అక్రమంగా నిర్మించిన రోడ్డుకు జలపాతాలకు రహదారి అని పెట్టి ఎవర్ని మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రోడ్డు నిర్మాణంకోసం ఏ ఏ ఉన్నతాధికారులు ఎటువంటి అనుమతి పత్రాలు ఇచ్చారో అని ఎఫ్ డి ఓ ను కానీ, ఎఫ్ ఆర్ ఓ ను కానీ ప్రశ్నిస్తే దాటవేస్తున్నారని తెలిపారు. ఆదివాసీ సంఘాలను ఏకంచేసి ఎఫ్డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అటవీ అధికారుల అక్రమాలను ఇప్పటికే మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి దృష్టికి తీసుకెళ్లామని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తున్నామని గోపి తెలిపారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ,ఎండి షబానా,కోరి శ్యామల,కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక,కన్నాపురం శైలజ, లక్కిశెట్టి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నప్రసాద వితరణ..

**–ఆలయానికి గ్రైండర్ వితరణ...**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు ప్రారంభించారు. ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమంలో వినియోగించుకోవడానికి జూలూరుపాడు మండలం బెండాలపాడు గ్రామస్తులు చీమటి నరసింహారావు కుటుంబీకులు గ్రైండర్ను వితరణ చేశారు. గ్రైండర్ వితరణ దంపతులకు శాలువా కప్పి స్వామివారి ఫోటో జ్ఞాపకను చైర్మన్ అదజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి



కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)– ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని,పేద ఇంటి ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెంటౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని,అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణిలో "విద్యార్థి టు విజ్ఞాన్", "రూట్స్ టు రోబోట్" ఘనంగా సైన్స్ ఎక్స్పో





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ శ్రీ ఎనుముల వెంకటేశ్వర్లు గారు మరియూ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం, కృత్రిమ డ్రోన్ నిర్మాణం, త్రీడీ హాలో గ్రామ్స్, స్మార్ట్ వీల్ చైర్, వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో ఇంధన తయారీ, రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్, ఆమ్లక్షారాల గుర్తింపు, ఆహార పదార్థాల కల్తీ నివారణ , రక్త గ్రూపుల నిర్ధారణ, షుగర్ పరీక్ష విధానం,శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్, ఇంకా అనేక రకాలైన





జీవనమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపం చానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పత ‍నాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్ష లలో దీని పాత్ర గొప్పదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని, మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నదని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు? ఏమిటి? ఎలా? అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవా లని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా స్పందించని ప్రభుత్వం

## -పెన్షనర్ బకాయిలను తక్షణం చెల్లించాలి.
## -ఎస్జిపిఏటి రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు
## -రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

పెన్షనర్ల బకాయిలు చెల్లించక పోవడం, ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి హెల్త్ కార్డులను జారీ చేయకపోవడం తదితర కారణాలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ప్రాణాలు కోల్పోతున్నా ఈ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్సీపిఏటి) అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు అన్నారు. పెన్షన్ బకాయిలు రాక ఒక ఖమ్మం జిల్లాలోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. తొలి రోజు దీక్షల్లో 21 మంది పెన్షనర్లు దీక్షలో కూర్చోనగా పెద్ద సంఖ్యలో పెన్షనర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ 2024 మార్చి మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలు చెల్లించ లేదని ఇందులో కొందరికి పెన్షన్ సైతం రావడం లేదన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పెన్షనర్లు మనో వేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పలుమార్లు వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ నెల 28న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రూ.20వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యానికి ముందే పెన్షన్ విధానం ప్రారంభమైందని దేశ చరిత్రలో పెన్షన్ బకాయిలు చెల్లించకుండా ఇంత కాలం ఏ ప్రభుత్వం లేదని రాజేంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వ్యాలిడేషన్ చట్టం పెన్షనర్ల ఉనికిని ప్రమాదంలోకి నెడుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంత వరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని దీనితో సరైన వైద్య సాయం పొందలేక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మెడికల్ అలవెన్స్ పెంపుదల చేయాలని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న పెన్షనర్ హక్కులను కాపాడేవిధంగా చట్టాలు రూపొందించాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 25న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు





నిర్వహించనున్నట్లు తెలిపారు. 398 ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని,వెల్నెస్ సెంటర్లలో వసతులు కల్పించాలని, బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళనలు వివిధ రూపాల్లో కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపిచంద్,టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, తపస్ జిల్లా అధ్యక్షులు గంద్ర వెంకటరమణారెడ్డి, వివిధ సంఘాల నేతలు రామారావు, రామకోటేశ్వరరావు, మనోహర్రాజు సంఘీభావం తెలిపారు. 82 సంవత్సరాల విశ్రాంత మండల విద్యాదికారి దుగ్గినేని శ్రీనివాసరావు ఈ దీక్షలకు ప్రత్యేకంగా హాజరై సంఘీభావం తెలపటం అందరినీ ఆకర్షించింది.

**నేడు మహిళా పెన్షనర్ల దీక్ష :**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళా పెన్షనర్లు దీక్షల్లో పాల్గొననున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు తెలిపారు. రెండవ రోజు దీక్షలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అది లొంగుబాటు కాదు.. అరెస్ట్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

సైబర్ నేరాల దోపిడీ కేసులో కీలక నిందితుడు వికాస్ చౌదరిని ఖమ్మం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు..రూ. 549.95 కోట్ల మొత్తపు సైబర్ నేరాల కేసులో అత్యంత కీలక నిందితుడైన వికాస్ చౌదరి రెండు నెలలుగా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకు తిరుగుతుండగా, ఎట్టకేలకు అతన్ని సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు అరెస్ట్ చేశారు..ఇదే కేసులో దాదాపు మరో 10-15 మంది నిందితుల కోసం గాలింపు వేట సాగిస్తున్నట్లు పోలీసు వర్గాలు 'సమీక్ష'కు చెప్పాయి.

## నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం : పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పోలీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్ ) నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. హైదరాబాదులోని ఐఐటీఏ మొయినాబాద్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది ఖమ్మం పోలీస్ కమిషరెట్ కు కేటాయించబడిన పింకీ, రోక్సీ అనే రెండు పోలీస్ జగిలాలతో డాగ్ హ్యాండ్లర్ హ్యాండ్లర్ బి.రవి, టి. అచ్యుత్, కె.గౌతమ్ కుమార్సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ కి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో పోలీస్ జగిలాలను వినియోగిస్తున్నారని తెలిపారు. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం ,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను సరైన వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



# అభివృద్ధి పథంలో 46వ డివిజన్







**ఖమ్మం, సూర్య కార్పొరేషన్ న్యూస్**

వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ పార్క్ పనులకు మేయర్ పునుకొల్లు నీరజా సోమవారం శంకుస్థాపన చేసారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మున్సిపల్ నిధుల నుండి రూ॥ 39.20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోవు వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, మరియు పార్క్ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల సహకారంతో యువ నేత డాక్టర్ తుమ్మల యుగంధర్ నాయకత్వంలో డివిజన్ లో సంక్షేమం అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. నిర్మాణుష్యంగా చెత్త కుప్పలా పడి ఉన్న బ్రిడ్జి కింద ప్రాంతాన్ని ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వారు తెలిపారు. వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్, చిన్న పిల్లల ఆట పరికరాలు మరియు పార్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వీధుల్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రానున్న కాలంలో మంత్రి తుమ్మల గారి సహకారంతో డివిజన్ ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యర్రం బాలగంగాధర్ తిలక్, డి ఈ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నాయకులు బాణాల లక్ష్మణ్, తొగరు భాస్కర్, సింగం అంజయ్య, భోజడ్ల సత్యనారాయణ, బాల్దే నాగేశ్వరరావు, కాటం కొమ రయ్య, జెట్ట కృష్ణయ్య, కాటం యాదయ్య, శనిగరం ఉప్పలయ్య, దయ్యాల నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్, మునగాల పూర్ణ, అర్వపల్లి వినయ్, అల్లె సాయికిరణ్, గూడెపు నాగరాజు, కొత్తపల్లి రాజ , ఊటుకూరి ఆంజనేయులు, మన్నె హరికృష్ణ, దాచేపల్లి మల్లయ్య, చుంచు వెంకటేశ్వర్లు, మీర్జా అజీజుల్లా బేగ్, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ మున్సిపల్ సిబ్బంది, స్థానికులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# డ్రైవర్ చేతిలోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

**- రోడ్డు ప్రమాద నివారణ పట్ల అవగాహన సదస్సు**

**- నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఒక డ్రైవర్ నిర్లక్ష్యం తన కుటుంబంతోపాటు మరో కుటుంబాన్ని కూడా రోడ్డున పడేస్తుందని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగయ్య అన్నారు. పెనుబల్లి మండల కేంద్రంలో సోమవారం బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన సమావేశ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐ ముత్తిలింగయ్య, ఎంవిఐ రాజశేఖర్, సింగరేణి జిఎం, సామాజికవేత్త గోపిశెట్టి వెంకటేశ్వర్లు వ్యాఖ్యాతలుగా హాజరయ్యారు. డ్రైవర్లకు వారికి సూచనలు సలహాలను ప్రమాదాల నివారణ మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బొగ్గు టిప్పర్ల వాహనాలపై స్థానికులతో అనేక ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తరచూ బొగ్గు రవాణా చేసే టిప్పర్ల వలన అనేక రోడ్డు ప్రమాదాలు సంబంధించి ప్రమాదాలలో కొందరు ప్రాణాలు కోల్పోగా మరికొందరికి కాళ్లు చేతులు విరిగి వారి కుటుంబాలు రోడ్డు పాలు అయ్యాయని వారు వివరించారు. డ్రైవర్ చేతిలోని స్టీరింగ్ కంట్రోల్ తప్పితే తన కుటుంబంతోపాటు ఎదుటి వారి కుటుంబాల భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. రెప్పపాటు లో జరిగే ప్రమాదాలను నివారించే మార్గం డ్రైవర్ చేతిలోనే ఉంటుందని అన్నారు. మద్యం సేవించి, సెల్ఫోన్లో మాట్లాడుతూ, అతివేగం, నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణాలుగా వారు తెలిపారు. మద్యంసేవించి, సెల్ ఫోన్లతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ పై ఏకాగ్రత కోల్పోతారని తెలిపారు. సెల్ ఫోన్లు పక్కన పెట్టి డ్రైవింగ్ పైనే దృష్టి సారించి డ్యూటీ అనంతరం సాఫీగా కుటుంబంతో గడపాలని సూచించారు. మలుపులు వద్ద ప్రమాదకరమైన ఓవర్టేక్లను తీసుకోవద్దని సూచించారు. భారీ వాహనాలను కారణం చేత నిలపాలి అనుకుంటే పూర్తిగా రోడ్డు ప్రక్కన నిలిపి వెనుక నుండి వచ్చే వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. అధికంగా రోడ్లు దాటే ప్రదేశాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలు వీఎం బంజర్, లంకపల్లి, లంక సాగర్ క్రాస్ రోడ్, ఇతర గ్రామాల పరిధిలో టిప్పర్లను నెమ్మదిగా తోలాలని తెలిపారు. ఇప్పటినుండి రాత్రి పగలు పోలీసు నిఘాతో డ్రంక్ అండ్ టెస్టులు నిర్వహిస్తామని మద్యం సేవించి వాహనాలు నడిపే వారి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ముత్తిలింగయ్య హెచ్చరించారు. ఇకపై బొగ్గు రవాణా భారీ వాహనాల ద్వారా ఏ ఒక్క ప్రమాదం జరిగాడానికి వీలులేదని నిర్లక్ష్యంగా వ్యవహరించే డ్రైవర్లపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కోల్డ్ ట్రాన్స్పోర్ట్ పొట్లూరి విజయ్ కుమార్, రవి చందర్, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు చర్యలు చేపట్టిన 7 వార్డు కౌన్సిలర్ ఫణితీ సైదులు

**-7 వార్డుప్రజల శ్రేయసే నా లక్ష్యం..**

**వైరా సూర్య ఆర్సి :--**



వైరా మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ ఫణితీ సైదులు వార్డు ప్రజలు ప్రజల శ్రేయసే లక్ష్యం అనే భావనతో ఏడో వార్డు లో వీధి వీధి దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఫణితీ సైదులు మాట్లాడుతూ వార్డులో వీధులలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు స్థానికులు భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని,రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలి. వార్డులో ఉన్న ప్రజలు సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పనితి సైదులు, శానిటైజర్ ఇన్స్పెక్టర్ వీరన్న, నంద్రు నాగరాజు,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కాలువ నిర్మాణానికి రైతుల అభ్యంతరం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువను నిర్మాణానికి బయన్న గూడెం రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పెనుబల్లి మండలం బయన్నగూడెం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీ కాలువ భూ సేకరణకు సోమవారం మండల తాసిల్దార్ వీరభద్ర నాయక్ గ్రామసభ నిర్వహించారు. కాలువ నిర్మాణాల్లో 38 మంది రైతులకు సంబంధించిన 12 ఎకరాల భూమిని ఇచ్చేందుకు నిరాకరించి అభ్యంతరం తెలిపారు. ఈ కాలువ ద్వారా భూములు కోల్పోవడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని రైతులు గ్రామసభలో వివరించారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామం లో నంద్యాల కృష్ణవేణి, గోపి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుభాకాంక్షలు తెలిపారు. పేద వారికీ ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టికి, పొంగులేటి కి తుమ్మలకు ప్రజలు అందరు తరుపున ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చిన్న స్వామి, రామచంద్ర రావు బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**NAME CHANGE DECLARATION**

I, **Shaik Nurjahan Begam, W/o Shaik Yakub Jani,** R/o H.No. 2-1-457, Gutta Mallaram, Manuguru (Bhadradri Kotha gudem District), Telangana, hereby declare that I shall henceforth be known as **Shaik Nurjahan Begam** and not as **Shaik Noor Jahan Begam,** which is mentioned in my husbandµs passport. I declare that both the names refer to one and the same person.

# ముగిసిన సీఎం కప్ పోటీలు




సూర్య ప్రతినిధి ఖమ్మం

సీఎం కప్ రెండో ఎడిషన్ లో భాగంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు సోమవారం ఘనంగా ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆర్చరీ, బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. 5 రోజులపాటు జరిగిన పోటీల్లో రాష్ట్రములో 33 జిల్లాల నుండి 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్ లు, మేనేజర్ లు, ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, స్టేడియం సిబ్బంది క్రీడల్లో పాలుపంచుకున్నారు. ఖమ్మం బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో ఖమ్మం డి వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి పోటీలకు క్రీడాకారులకు వసతి కల్పించినటువంటి బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి కి , ప్రియదర్శిని కాలేజీ కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్, టీఎన్జీవో ఫంక్షన్ హాల్ వారికీ, బీపీఈడి కాలేజీ వారికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బాలుర విభాగంలో కామారెడ్డి మొదటి బహుమతి, రంగారెడ్డి రెండో, మూడోది, కొమర భీమ్ ఆసిఫాబాద్, నాలుగవది, సంగారెడ్డి, బాలికల విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండోది ఖమ్మం, మూడోది నిజామాబాద్, నాల్గవ ది నల్గొండ విజేతలుగా నిలిచాయి.డబుల్స్ బాలుర విభాగంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ మొదటి బహుమతి, సంగారెడ్డి రెండో, మూడోది నల్గొండ, నాలుగోది రంగారెడ్డి, బాలికల డబుల్స్ విభాగంలో మొదటిది మెదక్, రెండోది వరంగల్, మూడోది ఖమ్మం, నాలుగోది కొమరం భీమ్ ఆసిఫాబాద్ విజేతలుగా నిలిచాయి. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు వేజళ్ల సురేష్, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావ్, సీనియర్ క్రీడాకారుడు ఎన్వి రమణ, స్కూల్ గేమ్ కార్యదర్శి వై రామారావు, క్రిస్టఫర్ బాబు, చీఫ్ రిఫరీ రామకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, డివైఎస్ ఓ సిబ్బంది, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది, వివిధ జిల్లాలనుంచి వచ్చినటువంటి కోచ్లు మేనేజర్లు, గ్రౌండ్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పసికందు మృతిపై కొవ్వొత్తుల ర్యాలీ..

**– మానవ సమాజం తలదించుకోవాల్సినదే.. పసికందు మృతి మానవత్వాని మచ్చతెచ్చే ఘటన..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణికారేపల్లి ఫిబ్రవరి 23 నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మరా గ్రామంలో జరిగుతున్న జాతర సందర్భంగా పసికందు మృతి పై నిరసిస్తూ కారేపల్లి మండలం సీతారాంపురంలో సోమవారం కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో యువకులు కొవ్వొత్తులు పట్టుకోని కులవివక్షత,అణగారిన వర్గాలపై దాడులను నిరసించారు. ఈసందర్భంగా ధర్మసమాజ్ పార్టీ సింగరేణి మండల కన్వీనర్ గుండమల్ల కార్తీక్ కుమార్ మాట్లాడుతూ పసికందు బేబి మౌనిక కుల మౌఢ్యానికి బలి కావటం విచారకరమన్నారు.ఘటన జరిగిన వెంటనే బాధితులకు అండగా ఉండాల్సిన అధికార వ్యవస్థ దాడి చేసిన అగ్రకులస్తులకు వత్తాసు పలుకుతూ బాధితులపై కేసు నమోదు చేయటం విచారకరమన్నారు. బాలిక మృతి కేసులో నిందుతులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు కుమ్మరికుంట ఉపేందర్, పూనెం రవి,నవీన్‌నాయక్,సాయికుమార్,రాకేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో సైన్సు వారోత్సవాలు

**– విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు.-.ఆర్టీసీ డీఎం .**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) పురస్కరించుకుని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఈనెల 19 నుంచి " సైన్స్ వారోత్సవాలు" జరుగుతున్నాయి. మొదటి రోజు డ్రాయింగ్, రెండో రోజు కొల్లేజు ఆర్ట్, మూడోరోజు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. మొదటి 3 రోజుల పోటీలలో విజేతలైన వారికి సోమవారం బహుమతులు అందజేశారు. ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, సహాయ మేనేజర్ ప్రవీణ కుమారు ప్రత్యేక అతిథులుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొల్లేజ్ ఆర్ట్ అనేది కాగితం ముక్కలు, ఫోటోలు, బట్ట ముక్కలు, ఆకులు వంటి వివిధ వస్తువులను ఒక ఉపరితలంపై అతికించి రూపొందించే కళ అన్నారు. డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్, కొల్లేజ్ ఆర్ట్ లు సృజనాత్మకతను పెంచుతాయి .విద్యార్థులు తమ ఊహాశక్తిని ఉపయోగించి కొత్త ఆకృతులు రూపొందిస్తారు.చేతి--కంటి సమన్వయాన్ని అభివృద్ధి చేస్తుంది.కత్తిరించడం, అతికించడం వల్ల నైపుణ్యం పెరుగుతుంది.ఆలోచనా శక్తిని మెరుగుపరుస్తుంది.ఎలా అమర్చాలి, ఏవి ఉపయోగించాలి అనే విషయాల్లో నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకుంటారు.ఏకాగ్రతను పెంపొందిస్తుంది.శ్రద్ధగా పని చేయడం అలవాటు అవుతుంది.ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.తమ చేతులతో రూపొందించిన కళాఖండాన్ని చూసి గర్వంగా భావిస్తారు.భావాలను వ్యక్తపరచడానికి సహాయపడుతుంది.తమ ఆలోచనలు, భావాలు చిత్రాల ద్వారా తెలియజేయగలుగుతారు.అని వారు పేర్కొన్నారు. ఈ పోటీలు నిర్వహిచన్న టీచర్లు శారద, నరేంద్రలను స్కూల్ యాజమాన్యంనాగేశ్వరరావు, సత్యనారాయణ అభినందించారు.

# ఇండో ఖాతర్ అధినేత పోలిశెట్టి గిరిని సన్మానించి గాలీబ్ పాషా

**-జిల్లాలోని అతి పెద్ద శివలింగం..,-ఆధ్యాత్మికంతో పాటు అభివృద్ధికి అవకాశం..సర్పంచ్ గాలీబ్ పాషా**

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)





రియల్ ఎస్టేట్ వ్యాపార రంగాలలో అగ్రస్థానంలో ఉన్న ఇండో ఖాతర్, క్షేత్ర,పుడమి ,ధర్మస్థలి అధినేత పోలి శెట్టి గిరిని అమ్మపాలెం సర్పంచ్ గాలి పాషా మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. గత నాలుగు రోజుల క్రితం క్షేత్ర శివాలయ ప్రారం భం విగ్రహ ప్రతిష్ఠ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమశీ ఎంతో ఘనంగా నిర్వహి ంచిన సంగతి అందరికి తెలిసిందే.ఈ నేపథ్యంలోనే మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన సర్పంచ్ గాలిబ్ పాషా సతీమణి హసీన బేగం కుటుంబ సమేతంగా శివపార్వతుల కళ్యాణ కార్యక్రమానికి హాజరై దేవుని సేవలో పాల్గొని అనుగ్రహం పొందారు.ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న పోలిశెట్టి గిరి అమ్మపాలెం, తనికెళ్ళ,కొణిజర్ల, లింగగూడెం, యాతంకుంట్ల రెవిన్యూ ప్రాంతంలో ఎస్టేట్ వ్యాపారాన్ని అంచెలంచెలుగా విస్తరిశ్చటం వల్ల ఈ ప్రాంతంలో భూముల విలువలు పెరిగినాయని,దానితో పాటు ఇండోఖాతర్ సంస్థ వల్ల ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నరని తెలిపారు.అంతే కాకుండా ఈ ప్రాంత ప్రజలు ఎక్కువశాతం రైతు కూలీలుగా పనిచేస్తూ వారి జీవనశైలిని ఆలోచించి ప్రతి మనిషి ఎంత సంపాదించినా కానీ మనస్సు కు ప్రశాంతత చాలా అవసరమని భావించి దైవ కార్యాన్ని, ఆధ్యాత్మికంగా పెంపొందించాలని గొప్ప సంకల్పంతో జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా జాతీయ రహదారికి అతిసమీపంలో శివాలయాన్ని నిర్మించటం, అందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో జీవించాలని,గుడి పైన ఏర్పాటు చేసిన శివలింగ ప్రతిమను దూరప్రాంతాల నుండి చూసిన అందరికీ కనిపించే విధంగా ఏర్పాటు చేయటం అదృష్టంగా భావిస్తున్నారని,అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని తెలిపారు.పూర్వం నుండి మండలంలోని పలు గ్రామాలలో శివాలయాలు ఉన్న కానీ క్షేత్ర వెంచర్లు నిర్మించిన శివాలయంలో ప్రతిష్ఠించిన "శివలింగం"అతిపెద్దదిగా గుర్తింపు వస్తుందని ఇండో ఖాతర్ అధినేత పోలిశెట్టి గిరికి సర్పంచ్ గాలిబ్ పాషా వివరించారు.ఇంత పెద్ద శివలింగాన్ని ప్రతిష్ఠించి ఆధ్యాత్మికంగా దైవ కార్యక్రమాల కోసం శివాలయాన్ని ఏర్పాటుచేసిన శుభసందర్భంగా అమ్మపాలెం సర్పంచ్ గాలిబ్ పాషా సతిమని హసీనా బేగం సమేతంగా ఇండో ఖాతర్ పోలిశెట్టి గిరి,సతీమణి బిందులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాలు కప్పి అభినందించారు.

# సంఘక్షేమాభివృద్ధి క్రైస్తవ సమాజ బలోపేతమే లక్ష్యం

**-క్రైస్తవ సంఘాల క్షేమం కోసం ఏఐసిసి పర్యటనలు వేగవంతం,-రన్ ఫర్ జీసస్‌తో సంఘ ఐక్యతకు నాంది**

**-మండలాల వారీగా సమీక్షలు యూనియన్ బలోపేతం పై ప్రత్యేక దృష్టి**

**-ఈస్టర్ ముందు మహా కార్యక్రమాలకు ఏఐసిసి సిద్ధం**

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 23 :



క్రైస్తవ సంఘాల క్షేమాభివృద్ధి, సమాజ బలోపేతమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) కట్టుబడి పనిచేస్తుందని నియోజకవర్గ అధ్యక్షులు రెవరెండ్ పగడం దాస్ తెలిపారు. ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, తల్లాడ మండలాల్లో కమిటీ పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులను కలుసుకుని సంఘ క్షేమాభివృద్ధి, క్రైస్తవ సమాజ సమస్యలు, యూనియన్ బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు. మండలాల్లో సేవకుల సహవాస సదస్సులు నిర్వహించడం, స్థానిక సమస్యలను సమీక్షించడం జరిగినట్లు తెలిపారు.రానున్న ఈస్టర్ పండుగకు ముందు రోజు రన్ ఫర్ జీసస్ యేసు కొరకు పరిగెత్తుట అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కల్లూరు టీజీఎం ప్రేయర్ టవర్‌లో రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి నతానియల్, కన్వీనర్ మన్నేపల్లి కెనడి రాజు ఐదు మండలాలు కలయ తిరిగారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షుడు తేళ్ల ఎబినేజర్, పెనుబల్లి అధ్యక్షుడు కోట దేవదానం, వేంసూరు అధ్యక్షుడు మోదుగు ఓనేసిమ్, సత్తుపల్లి అధ్యక్షుడు ఖమ్మంపాటి రవి, తల్లాడ అధ్యక్షుడు గుర్రాల కరుణాకర్, పైలా దానియల్, మంచాల యేసుదాసు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు.....

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షల నిర్వహణ
-98 పరీక్షా కేంద్రాలలో 16975 మంది విద్యార్థులు హాజరు
-పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో మన జిల్లాకు చెందిన 16975 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతున్నట్లు, వీరి కోసం 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు కల్పించాలని అదనపు కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లయింగ్ స్క్వాడ్ లో డిప్యూటీ తహసిల్దార్, ఎస్ఐ సభ్యులుగా ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు సిబ్బంది వివరాలు అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో ప్రతి పరీక్షా కేంద్రం చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు సెక్యూ రిటీ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో పెట్టాలని అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సులు నడపాలని అదనపు కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రశ్న పత్రాలను సమీప పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచి పరీక్ష రోజు బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు సకాలంలో సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ





పరీక్షల సహాయ కమీషనర్ వై. లక్ష్మీప్రసాద్, విద్యాశాఖ ఏడి చావా శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజల అభిమానమే శ్రీరామరక్ష

- పార్టీ ఏదైనా ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తున్నాం
- మూడవసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాం
- 57 వ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం
-కార్పొరేటర్ సాహెర బేగం, మాజీ కౌన్సిలర్ యూసుఫ్
- భార్యాభర్తలు ఆ డివిజన్ ప్రజలకు ప్రేమ పాత్రులే



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్లో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో మూడుసార్లు ఆ భార్యాభర్తలు ఇరువురు ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందుతూ వచ్చారు. ఏ పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగిన ఆ ప్రాంత ప్రజల వారిని గెలిపించుకుంటూ వారికి అవసరమైన, నాణ్యమైన అభివృద్ధి పనులను చేయిస్తున్నారని చెప్పక తప్పదు. కొత్తగూడెం మున్సిపాలిటీకి రెండు, మూడవ సారీ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా యూసుఫ్ , సాహెర బేగం లు గెలుపొందారు. అలాగే కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా మొదటిసారి ఎన్నికల బరిలో దిగిన యూసుఫ్ అహ్మద్ సతీమణి సాహెరా బేగం ను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నారు. పార్టీ ఏదైనా ప్రజలు మాత్రం తమని గెలిపించుకుంటున్నారని ఆ దంపతులిరువురు వినమ్రతతో చెప్పటం గమనార్హం. పార్టీ ఏదైనా మూడు రూపాలుగా మూడు పార్టీల నుంచి అంటే కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ పార్టీ ల నుంచి పోటీ చేసినప్పటికీ తమను గెలిపిస్తూ ప్రజలు తమపై ప్రేమ కనపరిచారని ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకంతో గెలిపించారని, 57వ డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటామని చెపుతున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా రెండుసార్లు విజయం సాధించాక వార్డులో రోడ్లు, కాలవలను మున్సిపల్ అధికారులతో చర్చించి నిర్మింప చేయించారు. అంతేగాక కమ్యూనిటీ హాల్ నిర్మాణంతొ పాటు పలు రకాల అభివృద్ధి పనులను కూడా చేయించడం జరిగింది. కొత్తగూ డెం కార్పొరేషన్ తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో 57వ డివిజన్ నుంచి సిపిఐ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినప్పటికీ ప్రజలు సాహేరా బేగం గెలిపించాలని అందుకు డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటామని మాజీ కౌన్సిలర్ యూసుఫ్ వ్యాఖ్యాని ంచారు. కార్పొరేషన్ తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన తాము డివిజన్లో మరొక కమ్యూనిటీ నిర్మాణంతోపాటు బేస్త సంఘం కమ్యూనిటీ హాల్ పై భాగంలో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అంతేగాక ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వినాయక మండపాలు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు, గతంలో పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, ఈసారి గెలుపు తమకు మంచి అవకాశం కల్పించడం జరిగిందని వినమ్రతతో చెప్పటం జరిగింది. ఏది ఏమైనా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషలతోపాటు కార్పొరేషన్ అధికారుల సహాయ సహకారాలతో డివిజన్లో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. అంతేగాక ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని మాజీ కౌన్సిలర్ యూసుఫ్ అహ్మద్, కార్పొరేటర్ సాహేరా బేగం డివిజన్లోని ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి తమ వంతు కర్తవ్యం గా హామీ ఇస్తున్నారు.

# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ముందుగా పతాకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులు పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు రాష్ట్రాస్థాయిలో క్రీడల్లో అద్బుత ప్రదర్శనతో 15 బంగారు పతకాలు, 8 రజిత పతకాలు, 16 కాంస్య పతకం మొత్తం 39 పతకాలను కైవసం చేసుకోవడం అభినందనీయమని పోలీస్ కమిషనర్ అన్నారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్‌లో జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి,అడిషనల్ డీసీపీ విజయబాబు,ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు సురేష్, సాంబశివరావు, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# ఓటమిలోనూ గెలిచిన మనసు..

-పదవి ముఖ్యం కాదు.. ప్రజలే ముఖ్యం
-8వ వార్డులో కాసాని పద్మ సేవా కార్యక్రమాలు
-వృద్ధులకు నిత్యవసరాలు పంపిణీ
-8వ వార్డు అభివృద్ధికి నిరంతరం తోడుంటా
-ఇంటింటికి వెళ్లి వృద్ధులను పరామర్శించిన పద్మ



**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –**
రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, కానీ ప్రజలకు సేవ చేయడం నిరంతర ప్రక్రియ అని అశ్వారావుపేట 8వ వార్డు అభ్యర్థి కాసాని పద్మ నిరూపిస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఫలితం అనుకూలంగా రాకపోయినప్పటికీ, ఆమె తన వార్డు ప్రజల పట్ల చూపిస్తున్న అభిమానం మరియు బాధ్యత స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఆదివారం ఆమె తన వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటించి అరుదైన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ పర్యటనలో భాగంగా కాసాని పద్మ ముఖ్యంగా వార్డులోని వృద్ధుల నివాసాలకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. వారికి అవసరమైన నిత్యవసర సరుకులను తన స్వహస్తాలతో అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. అంతేకా కుండా, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి



గురించి ఆరా తీశారు. గతంలో తాను గుర్తించిన కలుషిత నీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో పర్యటించి, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కష్టసుఖాల్లో తోడుంటానని వారికి భరోసా ఇచ్చారు. పర్యటనలో భాగంగా పండ్లు పంపిణీ చేస్తూ, తన గెలుపోటములతో సంబంధం లేకుండా వార్డు సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కూడా ప్రజల మధ్యకు వచ్చి సాయం చేస్తున్న ఆమె తీరుపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

### -పీఆర్‌పీఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 23ఊపెన్షనర్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రోగ్రెసివ్ రికగ్నైడ్ పెన్షనర్స్ అసోసియేషం (పీఆర్‌పీఏ)జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు(వైవీ) డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లిలో పీఆర్‌పీఏ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికి, గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జీపీఎఫ్, జీఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడంతో పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదనకు గురవుతున్నారన్నారు. పెన్షనర్స్ కు వెంటనే హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, పీఆర్సి ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. అనంతరం పీఆర్‌పీఏ సభ్యత్వ నమోదు చేయించారు. ఈకార్యక్రమంలో నాయకులు వీ. సీతారామయ్య, వి. మోహన్ దాస్, పీ.మాధవరావు, దామోదర్ రెడ్డి, ఎండి బాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే.భద్రయ్య , జీవీ.రంగారావు, బి.రమాదేవి, బి .వెంకటరెడ్డి, ఏ.బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంజరాల ఆరాధ్య దైవం సేవాలాల్

### - ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మండలంలోని రామకృష్ణ పురం గ్రామంలో సోమవారం నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణ కోసం భోగి బండారో కార్యక్రమం చాలా విశిష్టమైందని బంజర జాతి గొప్పతనాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని హోమ గుండాలు తయారుచేసి ప్రత్యేకంగా నెయ్యితో వంటకాన్ని ప్రసాదంగా తయారు చేయడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. అనంతరం జోగు గూడెం, కామేపల్లి, టేకుల తండా, పాత లింగాల, రాయి గూడెం, పోన్నెకల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు చేయించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పలు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

### -పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోవాలి
### -కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల శిక్షణా కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



వికారాబాద్‌లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, దేశంలోని సామాజిక, ఆర్థిక రుగ్మతలకు పరిష్కారం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని అన్నారు. రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజల్లో నిరంతరం పనిచేస్తూ అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం సాధనలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్న ఆయన, అంటరానితనం నిర్మూలన నుంచి భూ సంస్కరణలు, ఎస్సీ-ఎస్టీ హక్కుల పరిరక్షణ వరకు అనేక విప్లవాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించడంతో పాటు సామాజిక న్యాయం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించిన ఆయన, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ నాయకులు విశ్వనాథన్, వంశీ చందర్ రెడ్డి, సావంత్, సచిన్ రావు గార్లతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తదితర జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పాల్గొన్నారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పండితాపురం గ్రామానికి చెందిన చల్లా సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా 1992 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుమూడు కృష్ణ ప్రసాద్ మేకల మల్లికార్జునరావు. ఎస్కే అబ్బాస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సత్తి లింగమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రాయి గూడెం గ్రామానికి చెందిన సత్తి లింగమ్మ మరణించడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సర్పంచ్ గుగులోతు రమాదేవి ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య. గుగులోతు రవి. బానోత్ దేవ్ సింగ్. పాటిబండ్ల ప్రసాద్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



మండలంలోని పలు గ్రామాల్లోగృహ ప్రవేశం కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరుఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిధారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడి సోంత ఇంటి కలను సాకారం చేయడమే మా లక్ష్యం -ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయక త్వంలో మంత్రి శ్రీనన్న నేతృత్వంలో ఏప్రియల్ నెలలో మరల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. కామేపల్లి మండలం రాయి గూడెం గ్రామంలో కోట కల్పన రాజు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చరల్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు రాంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్ సర్పంచ్ గుగులోతు రమా దేవి. ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య.మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్. పి ఎస్ కొండాయిగూడెం మాజీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటకూరి శివయ్య నల్లమోతు లక్ష్మయ్య. మద్దినేని రమేష్ చౌదరి. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి యుగంధర్. ఉబ్బని రాములు. చిన్నబోయిన వీరబాబు. లాకావత్ రాములు. బానోతు దానియా. వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలి

### -సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



గ్రామాభివృద్ధి కి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని బైరవునిపల్లి సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు కోరారు.సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంచాయతీ ని ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.పరిసరాల ను ప్రతీ ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో తోడ్పాడు ను అందించేందుకు ప్రతీ ఒక్కరూ పన్నులు చెల్లించాలని కోరారు. ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కడారు వెంకటేశ్వరరావు, పోలంపల్లి పిచ్చయ్య. మరికంటి రమేష్,గండు సైదులు,యం.రత్నం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్యాం లు.ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**-: TWJF జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్.**




**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్.**

డెస్క్ జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం నగరంలోని ఐ డి ఓ సి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా జరిగింది. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి డెస్క్ జర్నలిస్టులకు డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ... అక్రెడిటేషన్ల విషయంలో డెస్క్ జర్నలిస్టులకు చాలా అన్యాయం జరుగుతోందని, అక్రెడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి, ఎడిషన్ సెంటర్లో అదనంగా ముగ్గురు డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు వచ్చాయని, ప్రస్తుతం , కేవలం ఎడిషన్ సెంటర్కు నాలుగు అక్రెడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టారుని, ఈ నిబంధన వల్ల అనేకమంది డెస్క్ జర్నలిస్టులు అక్రెడిటేషన్లకు దూరం అవుతున్నారని వినతిలో చెప్పారు.డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా... ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్క్ లు వేరుగా ఉంటాయని, . ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు ఉంటారని, . జీవో ప్రకారం ఎడిషన్ కు నాలుగు కార్డులే ఇస్తే.. కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రెడిటేషన్లను 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా కార్డుల సంఖ్యను పెంచి 15 కార్డులు ఇవ్వాలని, వెబ్లలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ... కలెక్టరేట్ ఎదుట బైఠాయించామన్నారు. ఈ ధర్నాకు పెద్ద ఎత్తున డెస్క్ జర్నలిస్టులు, జర్నలిస్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- మండలాల వారీగా సిపిఎస్ ఉద్యోగుల నిరసనలు**

**కుసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ డిఏ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని టీఎస్ సిపిఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ డిమాండ్ చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో డిఏ బకాయిల చెల్లింపునకు డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.అందులో భాగంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళ చెరువు కాంప్లెక్స్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో సిపిఎస్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ బకాయిలను వాయిదాల రూపంలో చెల్లించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో వాయిదాల సంఖ్య 60కు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాయిదాల ద్వారా చెల్లించాల్సిన మొత్తం సుమారు రూ.1200 కోట్లకు చేరడంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



తెలిపారు. ప్రతి నెలా పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.750 కోట్లలో భాగాన్ని సిపిఎస్ ఉద్యోగుల డిఏ బకాయిల క్లియరెన్స్కు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసనల్లో టీఎస్ సిపిఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు భాను, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్వేత, నరసింహారావు, శ్రీకాంత్, మోహన్, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్న వి బి జి రాంజీ పథకాన్ని వ్యతిరేకింగా

**- మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంసభలు, ప్రదర్శనలు, జరపండి. - పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శిరోమణి పిలుపు**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**



ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం ఈరోజు రామ నరసయ్యవిజ్ఞాన కేంద్రంలో (సోమ వారం) జిల్లా అధ్యక్షురాలు జి లలిత అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాట్లాడుతూమార్చ్ ఒకటి నుండి ఎనిమిది వరకు గ్రామాలలో జనరల్ బాడీ నిర్వహించి 8వ తేదీన ఖమ్మంలో సదస్సు జరపాలిని వారు కోరినారుకేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఉపాధి దెబ్బతీస్తున్న వికసిత్ భారత్ జి రామ్ జి పేరుతో కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం కార్పొరేటర్లకు అనుకూలంగా ఉన్నది వారు ఆరోపించారు. గ్రామీణ మహిళా కర్షకులకు పేదలకు వారి శ్రమను పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయి అని ఆమె అన్నారు, గ్రామీణ మహిళలకు ఉన్న హక్కును తొలగించి పెట్టుబడిదారుల దయాదాక్షణ్యాల మీద ఆధారపడే విధంగా ఈ కొత్త పథకం ఉన్నదని విమర్శించారు. మహిళలు ఉపాధిగా భావించే ఈ చట్టం వలన వారికి పని లేకుండా చేస్తున్నది ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా ఉంచాలని కొత్తగా వచ్చిన విబి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని పిలుపునిచ్చారుఈ సమావేశంలో ్రూాజెౌ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు తుడుం ఝాన్సీ, జిల్లా నాయకులు సరోజినీ, లలిత, స్వాతి, ప్రమీల, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో రజకులపై రెడ్ల అతి క్రూరదాడి..

**- రెండు నెలల పసికందు బేబీ మౌనికను హత్య చేసిన హంతకులపై మర్డర్ కేసు నమోదు చేయాలి**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**



BC, SC, ST-JAC ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో రజకులపై జరిగిన దాడిని మరియు రెండు నెలల పాపను హత్య చేసిన రెడ్లను కఠినంగా శిక్షించాలని జిల్లా కన్వీనర్ సంగమేశ్వర రావు అధ్యక్షతన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొడకంటి రాంబాబు మాట్లాడుతూ రెడ్ల రాజ్యంలో రెడ్లు అహంకార ధోరణితో ఎస్సీ ఎస్టీ బీసీలపై ఆదిపత్యాన్ని చలయించడమే కాకుండా హత్యలకు తెగబడ్డారు. నాగర్ కర్నూల్ లో పసిపాపను హత్య చేసి రెడ్లు వారి అహంకారాన్ని చాటుకున్నారు. పోలీస్ బలముతో రాజ్యం బలంతో చేస్తున్న ఈ అగాత్యాలను బహుజన సమాజం మేల్కొని ఎక్కడికి అక్కడ తిరుగుబాటు చేసి ఈ దుర్మార్గులను శిక్షించే దాకా పోరాటాన్ని కొనసాగించాలని అందుకు విశారదన్ మారాజు ఈ కార్యక్రమాన్ని బాధితులకు న్యాయం జరిగేంతవరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమరూపాన్ని కొనసాగిస్తూ అందులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ఆధిపత్య కులాల అహంకారం తగ్గేందుకు దళిత బహుజనులు ఐక్యమై మన రాజ్యం సాధించుకుంటేనే ఈ సమస్యలకు పరిష్కారం అని అన్నారు. చాకలి ఎస్సీ సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్ మాట్లాడుతూ తక్షణమే పసిపాప హత్యకు బాధ్యులైన హంతకులను శిక్షించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని అన్నారు. మోకు దెబ్బజిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇకనైనా బీసీ సమాజం మేల్కొని అడుగడుగునా ఈ కులహంకార వాదులను అడ్డుకోవాలని అన్నారు. ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా మాట్లాడుతూ తక్షణమే ఈ హత్యకు కారకులైన హంతకులను అరెస్టు చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లానాయకులు కొర్లపాటి రాఘవులు, ధవా ముత్యాలరావు, కటకం లక్ష్మి, పీటల స్వర్ణ కుమార్,, బీఎస్పీ జిల్లా నాయకులు యాదవ్, తదిరులు పాల్గొన్నారు..

## మెకానిక్ కుటుంబంలో ఆడపిల్ల జన్మించడంతో 10000 కానుక

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ యూనియన్ లో సభ్యత్వం కలిగిన మెకానిక్ సోదరులకు ఆడపిల్ల పుట్టిన సందర్భంగా షేక్ ఖలీల్ దంపతులకు ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల చెక్కును అందించడం జరిగింది అదేవిధంగా పట్టణ అధ్యక్షుడు వంగాల కొండలరావు మాట్లాడుతూ గతంలో మా యొక్క మెకానిక్ సోదరులకు ఆడపిల్ల జన్మించిన సందర్భంగా ఇప్పట వరకు ఒక లక్షా నలభై వేల రూపాయలు మెకానిక్ కుటుంబాలకు అందించడం జరిగింది అదేవిధంగా సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్క మెకానిక్ సోదరులకు యూనియన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి గడ్డం లాలయ్య ప్రచార కార్యదర్శి తూము సత్యం ఎమ్మెల్సీ నాగుల్ మీరా రుద్రారపు నరేష్ దేవేందర్ తదితరులు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు



## చిన్నారి మృతికి కారకులని కఠినంగా శిక్షించాలి . సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మురి జాతరలో దర్శనానికి వెళ్లిన రెండేళ్ల చిన్నారి అనుమానస్పదంగా మృతి చెందడం అత్యంత విషాదకరమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ చిన్నారి మృతి పట్ల సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఈ ఘటన పై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మెర కొండపై ఉన్న ఆలయాన్ని కొందరు పెత్తందారులు తమ గుట్లో ఉంచుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ఆలయ దేవాదాయ శాఖ పరిధిలోనికి రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. దాన్ని ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. ఈ ఘటనలో చిన్నారి తల్లి కీర్తి ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకుండా. దాడికి పాల్పడిన పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదుని ముందుగా పరిగణలోకి తీసుకున్నారని. ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత సామాజిక న్యాయం ప్రశ్నార్థకంగా మారిందరటానికి ఈ ఘటనే నిదర్శనమని ఆమె అన్నారు బాధితుల ఫిర్యాదును నిర్లక్ష్యం చేసిన పోలీసు సిబ్బందిపై విచారణ జరిపి వారి విధుల నుంచి తొలగించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిందితుల కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చిన్నారి మృతికి కారణమైన దోషులను వెంటనే అరెస్టు చేసి హత్య కేసు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌తో మంత్రి తుమ్మల భేటీ

**-ఖమ్మంలో టీటీడీ దేవస్థానానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి -ద్వంసలాపురం రెవెన్యూ పరిధిలో స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ఆమోదం,-ఖమ్మంలో టీటీడీ దేవస్థానానికి 20 ఎకరాలు కేటాయింపు,-సీఎం రేవంత్‌తో మంత్రి తుమ్మల భేటీ ఫలితం,-సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఒక మైలురాయిగా నిలిచే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దేవాలయ నిర్మాణం కోసం ద్వంసలాపురం రెవెన్యూ పరిధిలో 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకోబడింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, తిరుమల దర్శనానికి వెళ్లలేని భక్తులకు స్థానికంగా టీటీడీ దేవాలయం ఏర్పడితే ఆధ్యాత్మిక అవసరాలు నెరవేరుతాయని ఆయన వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, వెంటనే రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలు తడవుగా రెవిన్యూ శాఖ సమన్వయంతో భూమి కేటాయింపునకు కాంగ్రెస్ సర్కారు చర్యలు చేపట్టింది.

**ఖమ్మానికి ఆధ్యాత్మిక కేంద్రమవుతుందా?...**

ద్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇది ఖమ్మం నగర అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, భక్తులకు మరింత సౌలభ్యం కల్పించనుంది.

**మంత్రి తుమ్మల ధన్యవాదాలు...**

భూమి కేటాయింపుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఖమ్మం జిల్లాపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. "ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది. త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేస్తాం" అని మంత్రి తుమ్మల వెల్లడించారు.

**అభివృద్ధి-ఆధ్యాత్మికతకు నాంది....**

ఈ నిర్ణయం ద్వారా ఖమ్మం జిల్లాలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపిరి లభించనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వ్యాపార వర్గాలకు కూడా లాభాలు చేకూరే అవకాశముంది .క్యాబినెట్ ఆమోదంతో భూమి కేటాయింపు అధికారికంగా అమలులోకి రావడంతో, టీటీడీ దేవాలయ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల్లో హర్షాతిరేకం రేపుతోంది.

## యువ మహిళా కౌన్సిలర్ కనపర్తికి దక్కిన అరుదైన గౌరవం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 23 :**

మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజకుమార్ కు 17వ వార్డు అంగన్వాడి కేంద్రం నందు శ్రీమంతానికి ఆహ్వానించిన అంగన్వాడీ కార్యకర్తలు(టీచర్లు) ఆషాలు వారి ఇరువురు ఐక మత్యంతో కలిసి యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్ కు అంగన్వాడీ కేంద్రంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు అందులో భాగంగా వారు గర్భిణీ స్త్రీలకు కూడా శ్రీమంతాలు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అనంతరం శ్యామల రాజకుమార్ మాట్లాడుతూ మాకు ఇటువంటి సమాచారాన్ని అందజేసి నాకు శాలువాలతో ఘనంగా సత్కరించి నందుకు ప్రత్యేకంగా అంగన్వాడీ కార్యకర్తలకు (టీచర్లు) ఆశాలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో 17వ వార్డులో గల అంగన్వాడీ కార్యకర్తలు (టీచర్లు) ఆశా వర్కర్లు గర్భిణి స్త్రీలు పిల్లలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం జర జాగ్రత్త

**- తోటకూరను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్**

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి 23 :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు ఇటీవల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఖమ్మం లో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందే తన సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం తోటకూర శేషగిరిరావు నివాస గృహమైనటువంటి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చేరుకొని తోటకూర ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని వైద్యులు ఇచ్చిన మందుల చిట్టీలను ఆయన పరిశీలించారు అందులో భాగంగా తోటకూర ఆరోగ్య పరిస్థితి గురించి అన్ని విషయాలు ఆయనకు తెలియజేశారు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వెంట పురపాలక సంఘం చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మహిళా వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు పుర కౌన్సిలర్లు యాసా నాగమణి శ్రీకాంత్ కిష్టంశెట్టి కొండలరావు పెద్ద బోయిన లక్ష్మీనరసింహారావు తాళ్లూరు వెంకటాపురం గ్రామం నుండి యువ కాంగ్రెస్ పార్టీ





నాయకులు తోటకూర రామకృష్ణ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తోటకూర ప్రధాన అనుచరులు జొన్నలగడ్డ ప్రసాదు నాయుడు గోపి రాజులు పాటి రామకృష్ణ జొన్నలగడ్డ బాలరాజు రామిశెట్టి నాగేశ్వరరావు కొంకా శ్రీనివాస రావు పొట్ట పింజర పుల్లయ్య మంగయ్య మోదుగు రవి సునంద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తోటకూర అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి చేక్కును అందజేసిన

**-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్**

**-తంబూరి దయాకర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మండలంలోని పలు గ్రామాల్లో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ తో పాటు కొరట్లగూడెం గ్రామానికి చెందిన చందు సుల్తాన్ కుటుంబానికి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి,ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,నెల్లూరి భద్రయ్య కలిసి బాధిత కుటుంబానికి చెక్కును అందించారు. చెక్కును అందించిన వారిలో కొరట్లగూడెం గ్రామ నివాసి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఉన్నారు.





## 13వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ ,వైస్ చైర్మన్‌కి సన్మానించిన పిఆర్టియు వైరా మండల శాఖ

**వైరా సూర్య మేజర్ న్యూస్**



13వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ జుఇ వైస్ చైర్మన్ ముళ్లపాటి విజయ సీతారాములు కి అభినందనలు తెలిపి సన్మానించిన పిఆర్టియు వైరా మండల శాఖ ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు సీనియర్ బాధ్యులు గన్నవరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు మాట్లాడుతూ 13వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించి ఉపాధ్యాయ పక్షపాతిగా ఎల్లప్పుడూ నిలిచే ముళ్లపాటి విజయ సీతారాములుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు పిఆర్టియు వైరా మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సీతారాములు గారు మాకు ఎప్పుడు కుటుంబ సభ్యుడిలా ఉండి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సహకారం అందిస్తూ ఉంటారని భవిష్యత్తులో కూడా అదే విధంగా వారి సేవలు మాకు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మహిళా సీనియర్ బాధ్యులు సునీత, సరస్వతి రూప, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, మండల సీనియర్ బాధ్యులు ప్రభాకర్, పోలూరి. సనత్ కుమార్, రాగి సురేష్, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు

# ఉత్పత్తి లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి



## -సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్) – ఉత్పత్తి లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం ఏరియా జిఎం దుర్గం రాంచందర్‌తో కలిసి మణుగూరు ఏరియాలో పర్యటించారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మణుగూరు ఏరియాకు చెందిన ఓపెన్ కాస్ట్ గనులు ఓ సి-2 మరియు ఓ సి-4 వ్యూ పాయింట్లను సందర్శించి అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, ఉత్పత్తి పురోగతి, భద్రతా చర్యలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో గనుల ప్రస్తుత పరిస్థితులు, యంత్రాంగ వినియోగం,భద్రతా ప్రమాణాల అమలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగాధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మణుగూరు ఏరియాలో గనుల ఉత్పత్తి లక్ష్యాల సాధన, ఉత్పత్తి పెంపు చర్యలు,



కార్మికుల భద్రత, వ్యయ నియంత్రణ, యంత్రాల సమర్థ వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కొత్త ప్రాజెక్టుల అనుమతుల కొరకు సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి తగిన చర్యలు చేపట్టాలని సూచిందారు.పీకేఓసి కొత్త బెల్ట్ వర్క్ త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. మణుగూరు ఏరియా నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన రోజుకు 40,000 టన్నులు మరియు ఓబి 2.15 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించాలన్నారు. సమిష్టిగా కృషి చేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి పెంపు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బి.శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి ఎం. శ్రీరమేశ్, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఏజిఎం (ఐఈ) సిహెచ్ రాంబాబు, ఏఎస్ఓ డి.వెంకటరామరావు, ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్, ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్ జిఓసి ఈ. శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు,డివై.సిఎంఓ జ్యోతిర్మయి, డా.శేషగిరి, డిజిఎం (ఈ,ఎం), కేసిహెచ్పి మధన్ నాయక్, డిజిఎం(సివిల్)శివ ప్రసాద్, డిజిఎం (సర్వే) ఎల్ దయాకర్,క్వాలిటీ హెచ్డి నాగరమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, ఏరియా ఉన్నతాధికారులు, విభాగాధిపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతిని తెలుసుకొని... పరిరక్షణకు ముందడుగు వేసిన విద్యార్థులు!!!






పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచ ఇకో క్లబ్ ఆధ్వర్యంలో, తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ పర్యావరణ విద్యా కార్యక్రమం సహకారంతో కిన్నెరసాని ప్రకృతి శిబిరం, ఫీల్డ్ ట్రిప్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అంబేద్కర్ సెమినార్ హాల్‌లో ప్రారంభమై, అనంతరం విద్యార్థులు కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం కు ప్రకృతి సందర్శనకు వెళ్లారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి వచ్చిన టీఎన్జీసీ రిసోర్స్ పర్సన్ ఎ. శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం గురించి వివరంగా అవగాహన కల్పించారు. "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతిని కాపాడవచ్చు" అని ఆమె పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, ప్రకృతి శిబిరాలు విద్యార్థుల్లో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇకో క్లబ్ కన్వీనర్ డి. రమేష్ (వృక్షశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు) కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కళాశాలకు సంబంధించిన దాదాపుగా పది డిపార్ట్మెంట్లు మరియు 75 మంది విద్యార్థులు ఈ ప్రకృతి శిబిరంలో పాల్గొన్నారు. అటవీ శాఖ బీట్ ఆఫీసర్ బి. నాగేశ్ అడవుల సంరక్షణపై ఒక విజయ గాథను వివరించారు. అడవులను ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు చేపట్టిన చర్యలు, స్థానిక ప్రజల సహకారం గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ అరుణకుమారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ కొండలరావు, పొట్లపువ్వు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, డాక్టర్ ఎన్ శ్రీదేవి, హారిక, బి రమేష్, ధర్మారావు, రాజ్ కుమార్, పవన్, ఈ శ్రీను, భాను, ప్రవీణ్,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కిన్నెరసాని అడవుల సహజ సౌందర్యాన్ని ఆస్వాదించి, పర్యావరణ పరిరక్షణపై ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను, బాధ్యతను పెంపొందించేలా విజయవంతంగా సాగింది.

# ఇల్లందు నూతన చైర్ పర్సన్ కిరణ్ మిత్ర వార్డుల్లో పర్యటన

## -తొలిసారిగా 6వవార్డుల్లో పర్యటించిడ్యామేజ్ అయిన డ్రైనేజీల పరిశీలన





ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)– ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా సోమవారం 6వ వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ రాధా కమల్ కోరి డ్రైనేజీలు, వీధిలైట్లు, సిమెంట్ రోడ్ల మరమ్మత్తుల గురించి వివరించగా చైర్ పర్సన్ వార్డులో తిరిగి వాటిని పరిశీలించారు. అనంతరం రాధా కమల్ కోరి చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖర్ధం కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మేకల శ్యామ్ మాదిగ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ డానియల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ కుమార్ కోరి, స్థానిక నేత ఎనగంటి చిన్న శ్రీను, అవుదుర్తి సాయి, అవుదుర్తి సాయి, కొండపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డు ఇందిరా కాలనీ కార్పొరేటర్ ను సన్మానించిన హిల్స్ కాలనీ .

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 6వ వార్డు నుండి కార్పొరేటర్‌గా భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ బి.ఎస్ రావుని గ్రీన్ హిల్స్ టౌన్షిప్ కాలనీవాసులు బొకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ టౌన్షిప్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బండ్ల యాదగిరిరెడ్డి, గౌరవాధ్యక్షులు కాశీ విశ్వనాథం, గౌరవ సలహాదారు సత్యనారాయణ, జాన్ రెడ్డి, కోటేశ్వరావు, కృష్ణ, రామదాసు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్పోర్ట్స్-మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన

- సత్తా చాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు
- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్‌న్యూస్)- సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా గత వారం రోజులుగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. 6 బంగారు, 6రజత, 7కాంస్య పతకాలతో మొత్తం 19 పతకాలు సాధించి, జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరిని ప్రత్యేకంగా అభినందించారు. టేబుల్ టెన్నిస్ ఓపెన్ సింగిల్స్ విభాగంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ రజత పతకాన్ని సాధించారు. 45 సంవత్సరాలు పైబడిన బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ రజత పతకాన్ని సాధించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ ఇ.శ్రీనివాస్ నాయక్ బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. పాల్వంచ సిఐ కే.సతీష్ టెన్నిస్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించారు. వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు టెన్నిస్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్నిసాధించారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిసున్న బి.రత్నకుమారి నాలుగు పతకాలను సాధించింది. మహిళల బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం, ట్రెడిషనల్ యోగా విభాగంలో బంగారు పతకం, జిమ్నాస్టిక్స్ విభాగంలో రజతం, కళాత్మక యోగా విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ప్రవీణ్ బ్యాడ్మింటన్ సింగిల్స్ లో బంగారు పతకం, మిక్సడ్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వర్తిసున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ డి.సుష్మ 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెం విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న బి.రజని ఖోఖో, రిథమిక్ యోగా విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.వంశీ 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెం విభాగాలలో రెండు కాంస్య పతకాలను సాధించారు.అశ్వాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ నాగస్వరూప బ్యాడ్మింటన్ మిక్సడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం, విమెన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన కార్పొరేటర్ విమలాదేవి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ కు చెందిన ఇద్దరు లబ్దిదారులకు కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి కల్యాణలక్ష్మి సోమవారం చెక్కులను అందజేశారు. స్థానిక ఎంఆర్ ఓ కార్యాలయంలో జమ్ముల వెంకటకుమారి, లోగాని నాగమణి లకు పాల్వంచ తహసీల్దార్ దారా ప్రసాద్ తోపాటు విమలాదేవి పంపిణి చేశారు.

## లీగల్,హ్యూమన్ రైట్స్ ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా మారపాక రమేష్ కుమార్ నియామకం

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయరంగంలో అనుభవం కలిగిన రమేష్ కుమార్ పార్టీ లీగల్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.మానవ హక్కుల పరిరక్షణ,బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం మరియు ఆర్‌టీఐ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.మారపాక రమేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు న్యాయం అందించే దిశగా నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు,రాష్ట్ర టీపీసీసీ సెల్ కన్వీనర్ ఆకుల సత్యనారాయణ మూర్తి,రాజ్ కుమార్ పాల్గొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు, పడిసిరి శ్రీనివాస్, న్యాయవాదులు యెర్రా కామేష్, అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ,సమంత్,వడ్లకొండ హరి, తదితరులు అభినందనలు తెలిపారు.



## జీపి కార్మికుల వేతనాలు చెల్లించాలి

**-ఇల్లందు ఎంపిఓకి ఐఎఫ్టియు వినతి**

ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) -గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమె చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ నిత్యం గ్రామపంచాయతీలను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్,మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు,జిల్లా నాయకులు రామండ్ల మోహన్ రావు,టి. సుమలత,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష భయం నివారణపై అవగాహన.



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అనుబంధంగా పనిచేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష భయం నివారణపై అవగాహన, ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించినట్లు సోమవారం తెలిపారు.మణుగూరు జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ,విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు.పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమేనని, భయాన్ని దూరం చేసి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.సమయపాలన, క్రమశిక్షణ, సరైన పునశ్చరణ విధానం, లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని వివరించారు.లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ అధ్యక్షుడు .సాతులూరి సత్యనారాయణ విద్యార్థులకు మానసిక ధైర్యం పెంపొందించుకోవాలని, ఒత్తిడిని సానుకూల ఆలోచనలతో అధిగమించాలని సూచించారు. టేకులపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కేస వేణుగోపాలరావు అధ్యక్షత వహించగా కార్యదర్శి తోటకూరి సందీప్ కుమార్ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న అనవసర భయాన్ని తొలగించి, ధైర్యంగా ముందుకు సాగేందుకు మార్గనిర్దేశం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బొడ్డుపల్లి. బ్రహ్మచారి ,బోడ. పుణ్య నాయక్ లువిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కష్టపడి చదివితే విజయం తప్పక సాధ్యమని, ఓర్పు, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పరీక్షలను ఒక అవకాశంగా భావించి, ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.చివరగా పరీక్షలు భయానికి కారణం కావని, అవి విజయానికి ఒక మెట్టు మాత్రమేనన్నారు.

# బొగ్గు రవాణా తగ్గడానికి బాధ్యులెవరు.....?!

**- గణనీయంగా పడిపోయిన బొగ్గు లోడింగ్**
**-కెఓసిపిఓ పై వెలువెత్తుతున్న విమర్శలు.**
**-కేఓసి పూర్వ వైభవం వచ్చేది ఎన్నడు.......?**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కోయగూడెం ఓసి లో గత ఏడెనిమిది నెలలుగా బొగ్గు రవాణా గణనీయంగా తగ్గుకుంటూ వస్తుంది. బొగ్గు ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో అదే స్థాయిలో బొగ్గు రవాణా కూడా వినియోగదారులకు సకాలంలో అందజేయడం కూడా అంతే ముఖ్యం. కానీ బొగ్గు రవాణా పై దృష్టి సారించాల్సిన కోయగూడెం ఉపరితలగని ప్రాజెక్టు అధికారి ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

-గణనీయంగా పడిపోయిన బొగ్గు రవాణా..

కోయగూడెం ఓసి నుంచి గతంలో ప్రతిరోజు వివిధ పరిశ్రమలకు 15 నుంచి 18 వేల టన్నుల బొగ్గు రవాణా అయ్యేది. కానీ ఏడు ఎనిమిది నెలలుగా కష్టంగా పది వేల టన్నులు కూడా రవాణా జరగడం లేదు. నవభారత్‌కు ప్రతిరోజు 6000 టన్నుల బొగ్గు పంపించాల్సి ఉండగా కేవలం 2500 నుంచి 3000 టన్నులు మాత్రమే రవాణా చేస్తున్నారు. ఇక ఆర్సిహెచ్పి కి ప్రతిరోజు 8వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉండగా మూడు నుంచి నాలుగు వేల టన్నులు మాత్రమే రవాణా చేస్తున్నారు. దీన్నిబట్టి చూస్తుంటే గతంలో కన్నా సగానికి బొగ్గు రవాణా తగ్గిందని అర్థమవుతుంది. దీనికి కారణం సింగరేణి అధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణం అన్నట్లుగా తెలుస్తుంది.

-కారణం ఏమిటో.....?

బొగ్గు ఉత్పత్తి అయిన అనంతరం వివిధ పరిశ్రమలకు రవాణా చేయాల్సి ఉంటుంది. బొగ్గును టిప్పర్లు, బాడీ లారీలకు బొగ్గు లోడ్ చేసేందుకు గతంలో టెరెక్సులు ఉండేవి. ఈ టెరెక్సుల ద్వారా టిప్పర్లకు, బాడీ లారీలకు బొగ్గును లోడ్ చేసేవారు. కానీ ప్రస్తుతం కేఓసీలో టెరెక్సులు గత ఏడు ఎనిమిది నెలలుగా లేవు. కె ఓ సి పి ఓ టేరెక్స నిర్వహణపై దృష్టి సారించకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. టెరెక్స్ లేకపోవడంతో కోల్ ట్రాన్స్పోర్టర్లు సొంత టెరెక్సులను పెట్టించి బొగ్గును లోడ్ చేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో తమపై అదనపు భారం పడుతుందని వారు అంటున్నారు.

-దయానయస్థితిలో టిప్పర్ ఓనర్ల పరిస్థితి..

కే ఓ సి ను నమ్ముకోని టిప్పర్ లు కొనుగోలు చేసిన ఓనర్ల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో రోజుకి నాలుగు, ఐదు ట్రిప్పులు లోడింగ్ ఉండేది కానీ ప్రస్తుతం బొగ్గు రవాణా తగ్గిపోవడంతో రోజుకు ఒక ట్రిప్ మాత్రమే పడుతుందని లారీ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ట్రిప్పుతో ఇఎంఐ లు కూడా కట్టలేని పరిస్థితి ఉన్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**-శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి**
**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, వేసవి తాపానికి ప్రతి ఇంటింటికి మంచినీటిని అందించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆళ్లపల్లి మండలంలో పర్యటించి ముందస్తుగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలతో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తిచేయాలని కోరారు. అర్హులైన పేదలకు స్థిర నివాసం కనిపించడమే ఇందిరమ్మ రాజ్యమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తదనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన 24 మంది లబ్ధిదారులకు 24,2,784 రూ విలువగల చెక్కులను, అదనంగా ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 6 లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని వివరించారు. మండల కేంద్రం నుండి అనిశెట్టిపల్లి, కొత్తగూడెం డబల్ రహదారికి నిధులు మంజూరు చేయించి అటవీశాఖ అనుమతులు తీసుకున్నామని త్వరలో టెండర్ పాడి ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వరవరప్రసాద్, ఆర్ ఐ రామయ్య, ఏపీవో రఘునాథ్, ఎంపీడీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ శ్రావణ్, పిఆర్ ఏఈ వినీత్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ రామనరసయ్య, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మర్కోడు ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రెండో వార్డు సభ్యులు కెక్కర్ల సునీత, పర్వీన్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వాసం శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంతు, సుతారి కృష్ణ, భరత్, బూర్ల రవి, సాయి, టేకులపల్లి సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సోమేశ్వర్, నూతన పాలకవర్గ సర్పంచులు వాసం సుస్మిత, సుతారి రమాదేవి, ఏడుల్ల శ్రావణి, తెల్లం సంధ్యకుమారి, పాయం సూర్యకాంతం, మోకాళ్ళ చంద్రశేఖర్, కల్తి వెంకటేశ్వర్లు, చిన్నపాపయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు నర్సరీలను పరిశీలించిన డిఆర్డిఏ పిడి విద్యాచందన



జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)- మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం డిఆర్డిఏ పిడి విద్యాచందన పర్యటించి నర్సరీలను పరిశీలించారు. జూలూరుపాడు, పాపకొల్లు, బొజ్యా తండా, కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలోని మొక్కల పెంపకాన్ని పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేసారు. పలు డంపింగ్ షెడ్ లో గల నాడెప్ కంపోస్ట్, బయోచార్ తయారీ యూనిట్‌ను పరిశీలించి వినియోగించే విధానం, లాభాలను స్థానిక సర్పంచ్, ఎంపీడబ్ల్యూలు, ప్రజలకు, ఉపాధి హామీ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పురేటి అజయ్, ఎంపీఓ తులసీరామ్, ఏపీఓ రామారావు, ఈసీ సైదులు, టెక్నికల్ అసిస్టెంట్ సంబంధిత గ్రామపంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రజక కులస్తులపై దాడులను ఖండించాలి

**అశ్వారావుపేట రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ**




అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)-రజక కులస్తులపై చేస్తున్న క్రూర దాడులను ఖండిస్తూ, నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మూడు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులు అయిన గణేష్, చంద్రకళ మరియు వారి రెండు నెలల చిన్నారి మౌనికలపై ఆ ఊరి గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి వర్గం అంతా కలిసి రాయలేని భాషలో బూతులు తిడుతూ అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేయడం జరిగింది. అంతేకాకుండా రెండు నెలల పసిబిడ్డ అని చూడకుండా కాలితో తన్ని చంపేశారు. ఈ దురహంకార పూరిత రాజకీయదారులను యావత్తు రజక బిడ్డలంతా తీవ్రంగా ఖండిస్తున్నారు. వారికి సంఘీభావంగా బీసీ, ఎస్టి నాయకులు సంఘీభావం తెలియజేశారు. అదేవిధంగా నేడు అశ్వారావుపేట లోని ప్రధాన సెంటర్లలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేయడం జరిగింది. వెంటనే నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రకులాల దాడులు నశించాలి అని స్లొగన్స్ తో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు పంబి ప్రసాద్ గౌడ్ మరియు సిపిఎం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు మద్దతు తెలిపారు.



# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-రైతు భరోసా విడుదల చేయాలి**
**-ధాన్యం బోనస్ రైతుల ఖాతాలో జమ చేయాలి.**
**-రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం.**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక చర్యలను విడనాడి రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు.పాల్వంచ సిపిఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవనంలో రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రా నరేంద్ర కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ జిల్లా, మండలాలలో రైతు సంఘం బలోపేతానికి ప్రతి నాయకులు కృషి చేయాలన్నారు.ఈ మేరకు జిల్లా మండల కమిటీలు ఏర్పాటు చేసి రైతు, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు.రైతు ప్రభుత్వం అంటూ చెప్పుకునే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు రైతు భరోసాను రైతులకు అందించలేదని మండిపడ్డారు. దీనితో రైతులు పెట్టుబడి సాయం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు.సీసీఐ ద్వారా పత్తి కొనుగోలను మార్చి చివరి వరకు పొడిగించాలన్నారు. సన్నధాన్యానికి ప్రభుత్వం ఇస్తున్న బోనస్‌ను చెల్లించాలన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ కార్పొరేట్ శక్తులకు వంత పాడుతూ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచేందుకు అనేక కుట్రలకు తరలింపుతోందని మంగిపడ్డారు.దీనిలో భాగంగా పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి జి రామ్ జి పేరుతో పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఉపాధి హామీ పథకానికి 80 శాతం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 20శాతం నిధులను కేటాయించేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 80 నుండి 60 శాతానికి తగ్గించి రాష్ట్ర ప్రభుత్వంపై పెనుబారం మోపుతోందన్నారు. గతంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం 80శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆన్లైన్ ద్వారా కాకుండా నేరుగా సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణ బాధ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సర్ రెడ్డి పుల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సహాయ కార్యదర్శి న రాటి రమేష్, వాడి లక్ష్మి, రాష్ట్ర సమితి సభ్యులు వైఎస్ గిరి, తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగు భూములు గుంజుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలి

**-ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించే ప్రయత్నాలు విరమించుకోవాలి**
**-జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ధర్నా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-గతంలో 2022-23లో పోడు భూముల పట్టాల కోసం ఎఫ్ ఆర్ సి కమిటీలు సర్వే చేసి, ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు ప్రోక్లైనర్లు, జెసిబి యంత్రాలతో కందకాలు తవ్వి స్వాధీనం చేసుకోవటాన్ని తక్షణమే నిలిపివేయాలని, అడవి జంతువుల రక్షణ పేరుతో ఆదివాసి గ్రామాలను ఖాళీ చేయించే ప్రయత్నాలు విరమించుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్ర ఆనంద్, రాష్ట్ర నాయకులు భావండ్ల రవి డిమాండ్ చేశారు.సోమవారం, రెండు దశాబ్దాలకు పైగా ఆదివాసుల సాగులో ఉండి, 2022-23లో ఎఫ్ ఆర్ సి కమిటీలు సర్వే చేసి, పట్టాలు ఇవ్వకుండా పెండింగ్ లో ఉన్న ఆదివాసుల పోడు సాగు భూములను ఫారెస్ట్ అధికారులు యంత్రాలతో స్వాధీనం చేసుకోవటాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంకేఎస్) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముందు ఆదివాసులు భారీ ధర్నా చేపట్టారు. జిల్లా ఫారెస్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎఓ)కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పోడు భూములకు పట్టాలిస్తామని సర్వే చేసిన భూములకు ఆదివాసులను “గొత్తి”కోయలు అని పేర్కొంటూ ఆదివాసి షెడ్యూల్ చట్టాలను పట్టించుకోకుండా, పట్టాలు ఇవ్వకుండా నిలిపివేశారని, గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదివాసుల సాగులో ఉన్న అన్ని పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఏజెన్సీలో ఎమ్మెల్యేలుగా గెలిచిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కూడా హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్య ప్రభుత్వ పరిధిలో పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ, ఫారెస్ట్ అధికారులు, పోడు భూముల్లో యంత్రాలను దింపి స్వాధీనం చేసుకోవటానికి పూనుకున్నారని, వైల్డ్ లైఫ్ ఏరియాలో 25 ఆదివాసి గుంపులను ఖాళీ చేయాలని ప్రకటనలు చేస్తున్నారని, అన్ని ఆదివాసి గుంపుల్లోని పోడు భూముల్లో ప్లాంటేషన్లు చేస్తామని సర్వే చేసి మార్కింగ్ చేస్తూ, భూములు వదులుకోవాల్సిందేనని ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ, కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని, తక్షణమే ఫారెస్ట్ అధికారుల చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు ఆదివాసులను “గొత్తి” కోయలుగా పేర్కొంటూ, షెడ్యూల్ ట్రైబల్ కాదంటూ, చత్తీస్గఢ్ కు చెందిన వారిగా నిందిస్తూ, వారి పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గత 25-30 సంవత్సరాల క్రితం నుండి తెలంగాణ-చతిస్గడ్ సరిహద్దు ఇరువైపు గ్రామాల నుండి ఇక్కడికి వచ్చి, స్థిర నివాసాలు, గ్రామాలు ఏర్పాటు చేసుకొని, రెండు దశాబ్దాల క్రితం నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వీరికి స్థానికంగా ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఆధార్ కార్డులు, ఓటు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, జాతీయ ఉపాధి హామీ జాబు కార్డులు, అంగన్వాడి కేంద్రాలు, ఉన్నాయని, ఇక్కడ వారికి ఎలాంటి హక్కులు లేవని జడ్జిమెంట్ చేసే అధికారం వ్యక్తిగతంగా ఎవరికీ లేదని, తెలంగాణ ప్రభుత్వం అటవీ ప్రాంతాల్లోని వేలాది ఆదివాసి కుటుంబాల మనుగడకు సంబంధించిన ఈ సమస్యపై తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకోవాలని,1/70 చట్టం, పెస చట్టం, సుప్రీంకోర్టు సమత జడ్జిమెంట్, 2005 అటవీ హక్కుల చట్టం,5వ షెడ్యూల్ చట్టాల ప్రకారం వీరందరినీ షెడ్యూల్ ట్రైబల్ (ఎస్ టి) లు గా గుర్తించి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఈ గ్రామాల్లో నివాసాలకు ఇంటి పన్నులు, రోడ్లు, కరెంటు, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం సాంకేతికంగా ఈ సమస్యను పరిష్కరించే విధంగా, అప్పటివరకు సాగులో ఉన్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకోకుండా ఏజెన్సీ లోని ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం ఆదివాసుల పోడు హక్కుల సమస్యపై నిర్ణయం తీసుకునే వరకు ఫారెస్ట్ అధికారులు పోడు భూములు స్వాధీనం చేసుకోవటాన్ని నిలిపివేయాలని లేని పక్షంలో ప్రజా ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్, ఉపాధ్యక్షులు కుంజ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సూరేపల్లి వెంకటేశ్వర్లు, శర్ప నారాయణ, ఊకం పాపారావు, బట్ట సూరమ్మ, గంజి కోటమ్మ, సోమయ్య, జోగయ్య, రాజు, కృష్ణ, గంగయ్య, కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్స్‌లో డోర్లు, పై కప్పు రేకులు తీయకుండా చూడాలి



**- జిఎంను కలిసి చెప్పిన ఐఎన్టీయూసీ నేత ఎండి రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-సింగరేణి కొత్తగూడెం ఏరియాలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్స్ రేకులు, డోర్స్ తీయడం జరుగుతుందని వాటిని తీయకుండా చూడాలని ఐఎన్టియుసి కొత్తగూడ మీడియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ పేర్కొన్నారు.సోమవారం జిఎం కార్యాలయంలో జి.ఎంను కలిసిన సమస్యను వివరించారు. కొత్తగూడెం ఏరియాలో రిటైర్డ్ ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్స్‌లలో రేకులు పలగొట్టి, డోర్స్ తీసివేయడం జరుగుతుందిని, డోర్స్ రేకులు తీయడం వల్ల పక్కన నివసిస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇబ్బందికరంగా ఉందన్నారు.ముఖ్యంగా చెత్త చెదారం పేరుకుపోయి జంతువులు, పాములు, నివాసం ఏర్పరచుకుంటున్నాయి కావున వాటిని కూలగొట్టకుండా ఉంటే ఉద్యోగులు దాంట్లో ఉండడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు.ఆ క్వార్టర్స్‌లో సింగరేణి ఉద్యోగి లేదా మాజీ ఉద్యోగి లేదా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి ఉండటం జరుగుతుందని తెలిపారు. అయితే వారందరూ సింగరేణి కొరకు సర్వీస్ చేసిన లేదా సర్వీస్ చేస్తున్న ఉద్యోగులే కాబట్టి వారి కొరకు ఉద్యోగి ఖాళీ చేసిన క్వార్టర్స్ రేకులు డోర్లు తీయకుండా డోర్ లాక్ చేయవలసిందిగా సూచించారు. అంతేగాక క్వార్టర్స్ లలో ఉన్న సమస్యలను వారికి వివరించడం జరిగింది. సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అండర్ గ్రౌండ్ నందు పనిచేయుచున్న సీనియర్ జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్‌లో త్వరగా ఇచ్చే విధంగా చూడాలన్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను ముందుగా ఫుల్ ఫీల్ చేసి కనీసం 150 మంది వరకు ఇచ్చే విధంగా చూడాలని వివరించారు.అలాగే వీకే కోల్‌మైన్స్ నందు పని చేస్తున్న ఉద్యోగులను వివిధ ఉపరితల గనులకు, డిపార్ట్మెంట్ లకు డిప్రెషన్ పై వెళ్లిన వారిని వీకే కోల్ మైన్స్ నందు బొగ్గు ఉత్పత్తి చేయనున్నందున పేరంట్ మైన్ వీకే కోల్ మైన్స్ కు మరల తీసుకురావాల్సిందిగా కోరడమైనదన్నారు. కొత్తగూడెం ఏరియాలోని వివిధ కార్మిక సంబంధ సమస్యల గురించి జిఎం తో చర్చించడం అయినదని దీనిపై జిఎం సానుకూలంగా స్పందించి పై అధికారులతో సంప్రదించి త్వరగా ఇచ్చే విధంగా చూస్తానని తెలియజేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర ను సన్మానించిన రేపల్లెవాడ ప్రజలు

ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-నూతనంగా ఎన్నికైన ఇల్లందు పురపాలక సంఘం చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను రేపల్లెవాడ సర్పంచ్ బానోతు శారద ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్ మిత్ర దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. సమస్యల పట్ల అవగాహన కలిగిన కిరణమిత్ర మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోటు రవి మాజీ ఉపసర్పంచ్, బింగి కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు, పూనం శ్రీరాములు ప్రధాన కార్యదర్శి, గూగులోత్ నీరిషా వార్డు మెంబర్, వల్లాల కొమరయ్య మాజీ డైరెక్టర్, మరియు మాజీ వార్డు మెంబర్లు గాజుల వెంకన్న, బింగి భద్రం స్వరూప, యూత్ లీడర్లు కుంజా సందీప్, బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

